


## పదివేల మొక్కలు నాటుతాం


### ఈవో, కమిషనర్ వెంకట్ రావ్

యాదగిరిగుట్ట, జూలై 6
ప్రభాతవార్త

ఏడాది దేవస్థానంకు సంబంధించిన ప్రాంతాలలో సుమారు పదివేల మొక్కలు నాటనున్నట్లు యాదగిగుట్ట దేవస్థానం ఈఓ, కమీషనర్ వెంకట్రావ్

2వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 07, జూలై 2025 | 16 పేజీలు


# లెక్క తేల్చేందుకు.. తనిఖీలు


## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు బృందాల ఏర్పాటు




2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఎన్ని పర్యాయాలు గడువు ఇచ్చినప్పటికీ సిఎం ఆర్ (కసమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాలు నెరవేరడం లేదు. సిఎంఆర్ బకాయిలు చెల్లించడంలో మిల్లర్లు నిరక్ష్యం చేస్తుండడంతో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అధికారుల బృందాలు తనిఖీలు చేపట్టారు. సీఎంఆర్ బియ్యం అందజేసేందుకు కొందరు మిల్లర్లు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే వేచి చూసిన సంబంధిత శాఖ అధికారులు ఇక తనిఖీలకు సిద్ధమై తనిఖీలు చేస్తున్నారు. రైస్ మిల్లులో ధాన్యం లెక్క తెలిసేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ప్రారంభించారు. ధాన్యాన్ని ఇప్పటికే మిల్లర్లు అమ్ముకున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఉమ్మడి బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించి లెక్క తేలుస్తున్నారు.




- విజిలెన్స్ విచారణలో బట్టబయలు..
- నివేధికలు ఇచ్చి చేతులు దులుపుకున్న ఉన్నతాధికారులు
- బయటపడుతున్న అధికారుల డొల్లతనం
- అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటో..
- గోదాముల్లో నిల్వ ఉన్న దొడ్డి బియ్యంపై అనేక అనుమానాలు
- గోదాం ఇంచార్జీలకే పంగనామాలు పెడుతున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు
- చోద్యం చేస్తున్న సివిల్ సప్లై అధికారులు
- కూపీ లాగితే వెలుగులోకి రానున్న అరిన్ని అక్రమాలు

2 లో..

# సహ ఉద్యోగికే.. బురిడే

## రూ.లక్షల విలువచేసే రేషన్ బియ్యం స్వాహా

ప్రభాతవార్త – భువనగిరి

అధికారుల కళ్లు కప్పి దర్జాగా రూ.లక్షలాది విలువచేసే రేషన్ బియ్యంను స్వాహా చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆలేరు సివిల్ సప్లై గోదాంలో సుమారుగా రూ.10 లక్షల విలువచేసే రేషన్ బియ్యంను గోదాం ఇంచార్జే స్వాహా చేసినట్లు ఏకంగా విజిలెన్స్ అధికారుల విచారణలో బట్టబయలు అయ్యింది. రెండు మాసాలు గడిచిపోతున్నా సహ ఉద్యోగినినే



# ఘనంగా.. ఏకాదశి పూజలు

ఆషాడమాసం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు, పుష్పార్చన, ఏకాదశి హోమం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.



వివరాలు లోపలి పేజీల్లో..

## లెక్క తేల్చేందుకు తనిఖీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మిల్లర్ల వద్ద సిఎంఆర్ ధాన్యం ఉందా, లేదా, ఒకవేళ ఉంటే ఏమైంది తదితర విషయాలను తేల్చనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మూడు జిల్లాలకు వేరువేరుగా కమిటీలను నియమించారు. సూర్యాపేట జిల్లాలో మిల్లుల్లో తనిఖీలకు నలుగురు అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేయగా నల్లగొండ జిల్లాలో ఏడుగురు అధికారులతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగ్గురు అధికారులతో తనిఖీల బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 202425 సంవత్సరం వానాకాలం సీజన్ కు సంబంధించి ధాన్యం నిల్వలపై తనిఖీలు చేపట్టి వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నారు. అంతేకాకుండా అంతకుముందు సీజన్లకు సంబంధించిన ధాన్యం వివరాలను సేకరించి పంపనున్నారు. ఇది ఇలా ఉండగా 2024 25 వానాకాలం సీజన్ కు సంబంధించి సూర్యాపేట జిల్లాలో 1,68,791 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 1,13,395 మెట్రిక్ టన్నుల బియ్యము ఇవ్వాల్సి ఉండగా 51,851 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. ఇంకా 61,544 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. యాసంగి సీజన్ కు సంబంధించి 2,80,569 మెట్రిక్ టన్నుల ధాన్యము ఇవ్వగా ఇందుకుగాను 1,88,076 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు 8,687 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఇచ్చారు. ఇంకా 1,79,389 మెట్రిక్ టన్నుల బియ్యము ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే తనిఖీలు ముమ్మరం చేశారు. నల్లగొండ జిల్లాలో 2024 25 వానాకాలం సీజన్ కు సంబంధించి 2,75,840 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 1,86,365 వ్యక్తిగతనుల బియ్యము ఇవ్వాల్సి ఉండగా 1,66,447 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చారు. ఇంకా 19,918 మెట్రెక్ టన్నుల బియ్యము ఇవ్వాల్సి యాసంగి సీజన్ కు సంబంధించి 6,00,357 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 4,05,575 మెట్రిక్ టన్నుల బియ్యము సిఎంఆర్ కింద ఇవ్వాలి. ఇప్పటివరకు 1,05,647 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఇచ్చారు. ఇంకా 2,99,928 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉంది. వేలం వేసిన ధాన్యానికి సంబంధించి బియ్యం కూడా నల్గొండ జిల్లాలో ఇవ్వాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 202425 వానాకాలం సీజన్ కు సంబంధించి 2,22,244 మెట్రిక్ టన్నుల ధాన్యానికి 1,01,169 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 51,733 మెట్రిక్ టన్నుల బియ్యము మాత్రమే ఇచ్చారు. ఇంకా 49,430 మెట్రిక్ టన్నుల బియ్యము ఇవ్వాల్సి ఉంది. యాసంగి సీజన్ కు సంబంధించి 3,76,363 మెట్రిక్ టన్ లో ధాన్యము రైస్ మిల్లులకు అప్పగించారు. ఇప్పటివరకు 41,400 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించారు. ఇంకా 1,37,884 బియ్యం ఇవ్వాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా 202425 యాసంగి సీజన్ కు సంబంధించి సీఎంఆర్ ధాన్యం నిల్వలు సక్రమంగా ఉన్నట్లు అధికారులు అంటున్నారు. కానీ వానాకాలం సీఎంఆర్ బియ్యం సేకరణ పూర్తికాలేదు. దీంతో మిల్లర్లపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. వానాకాలం సీఎంఆర్ సేకరణలో బకాయిలు ఎక్కువగా సూర్యాపేట జిల్లాలోని ఉన్నట్లు తెలుస్తుంది. యాసంగి సీజన్ సేకరణ ఇప్పుడే ప్రారంభమైంది. ఇందులో నల్లగొండ జిల్లాలో 19 శాతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 12 శాతం సూర్యాపేట జిల్లాలో కేవలము రెండు శాతం మాత్రమే జూన్ చివరి నాటికి సేకరణ జరిగింది. సేకరణపై అధికారులు దృష్టి సారించారు. యాసంగి సీజన్లో ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చింది. మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు జరిగాయి. ఈ నేపథ్యంలో ధాన్యం నిల్వలో సక్రమంగా ఉండటమే కాకుండా బియ్యం సేకరణ సైతం అధికంగా జరిగేందుకు అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మిల్లర్లకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు. తనిఖీలు కూడా చివరి అంకానికి చేరాయి. నివేదికలను తయారుచేసి ఉన్నత అధికారులకు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో తనిఖీలు ముగియనున్నాయి. ధాన్యం పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



## పదివేల మొక్కలు నాటుతాం

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు. ఆదివారం గోశాల లో మొక్కలను దేవాదాయ వైదిక సలహాదారు గోవిందా హరి తో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రీనరీపై ప్రత్యేక శ్రద్ధ చూపండి ఉన్నట్లు చెప్పారు. హరిత విప్లవంలో భాగస్వామ్యం కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీ. ఈ. ఓ. ధోర్బల భాస్కర శర్మ, ఆర్ ఐ శేషగిరిరావు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగికే బురిడీ

**(మొదటి పేజీ తరువాయి..)**

బురిడీ కొట్టించి రూ.లక్షలాది విలువచేసే రేషన్ బియ్యంను దారి మళ్లించిన అక్రమార్కులపై చర్యలు తీసుకుని జిల్లాలో తిరిగి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు సైతం నివేదికలను పంపించి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ జరిగే రేషన్ బియ్యంను రీసైక్లింగ్ చేసినా, దొడ్డి దారిన దారి మళ్లించినా బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్టు కేసులు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా కంచే చేను మేసేందన్న చందనంగా సివిల్ సప్లై శాఖలో పనిచేసే కొంత మంది అధికారులే సామాన్య పేద ప్రజల ధరికి చేరాల్సిన రేషన్ బియ్యంను అధికారుల కళ్లు కప్పి రూ.లక్షల విలువచేసే రేషన్ బియ్యంను మింగిన అక్రమార్కులపై నెలలు గడిచిపోతున్నా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా జరుగుతున్న జాప్యంపై అనేక అనుమానాలు, ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇటీవల ఇదే జిల్లా కేంద్రానికి కూతవెట్టు దూరంలో ఉన్న భువనగిరి సివిల్ సప్లై గోదాంలో సైతం సుమారుగా రూ.10 లక్షల విలువచేసే రేషన్ బియ్యం దారి మళ్లించిన అక్రమార్కుల బాగోతం మరువకముందే ఆలేరు గోదాంలో రూ.లక్షల విలువచేసే రేషన్ బియ్యంను దొడ్డి దారిన మాయం చేసిన సంఘటన సివిల్ సప్లై శాఖకే మచ్చతెచ్చినట్లు అయ్యింది. ఆలేరు సివిల్ సప్లై గోదాంలో రూ.లక్షల విలువచేసే బియ్యం మాయం చేసిన సంఘటనకు ఎటువంటి సంబంధం లేకపోయినా సహ ఉద్యోగికే పథకం ప్రకారం బురిడీ కొట్టించిన సంఘటన ఏకంగా సివిల్ సప్లై విజిలెన్స్ వింగ్ అధికారుల బృందంతో బట్టబయలు అయ్యింది. రెండు మాసాలు గడుస్తున్నా మింగిన బియ్యంను బాధ్యుల నుంచి కక్కించాల్సిన అధికారులు సైతం అటువైపు దృష్టి సారించకపోతున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా సివిల్ సప్లై శాఖలో ఔట్ సోర్సింగ్ గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు కొన్ని దాముల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా విధులను నిర్వహించి గోదాం ఇంచార్జీలనే బురిడీ కొట్టించారన్న ఆరోపణలు లేకపోలేదు. ఎక్కడా ఉన్నతాధికారుల విచారణలో గోదాం స్టాకు వివరాల్లో వ్యత్యాసం ఉందని దొరికిపోతామోనని సదరు గోదాం ఇంచార్జీలు సైతం దొరికిన చోటల్లా అప్పులు.. సప్పులు చేసి ఇతర ప్రాంతాల నుంచి రేషన్ బియ్యంను తెప్పించి స్టాకు వ్యత్యాసాన్ని భర్తీ చేయించుకున్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. ఏళ్ల తరబడి నుంచి ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహించే సిబ్బందే ఆ శాఖ ఉన్నతిధికారులనే తప్పుదారి పట్టించేలా నివేధికలను తయారు చేసి అడ్డంగా దొరికిపోయిన సంఘటనలు ఏకపోలేదు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో మార్చి 31 నాటికి అటు రేషన్ షాపుల్లో, ఇటు గోదాముల్లో సుమారుగా వెయ్యి మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ బియ్యం నిల్వలపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

ప్రస్తుతం జిల్లాలో 218963 రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు సుమారుగా 4400 మెట్రిక్ టన్నుల బియ్యంను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ జరుగుతుంది.

ఇప్పటికైనా సంబంధి అధికారులు స్పందించి సివిల్ సప్లై శాఖకు మచ్చ తెచ్చే తరహాలో వ్యవహరిస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిపై కొరడా జలిపించడంతో పాటు ఉన్నతాధికారుల కళ్లు కప్పి రూ.లక్షల విలువ చేసే రేషన్ బియ్యంను దారి మళ్లించిన అక్రమార్కులపై ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.

## నీట్ ర్యాంకర్‌కు సన్మానం

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*



నీట్ (మెడికల్)లో ఆలిండియా 226వ ర్యాంకు సాధించిన మేకల వినయ్‌ని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి శాలువా కప్పి సన్మానం చేశారు. వరంగల్ దేశాయ్‌పేట్‌కు చెందిన సామాన్య కుటుంబంలో పుట్టిన మేకల వినయ్ ఆలిండియా స్థాయిలో 226వ ర్యాంకు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొట్ల సదానందం, డాక్టర్ పెంబర్తి సతీష్, పల్లవి, డాక్టర్ గడిపే శేఖర్‌పాణి, డాక్టర్ గండబోయిన రజిత పాల్గొన్నారు.

## ఘనంగా బీరన్న బోనాల పండుగ

*భూపాలపల్లి, జూలై06, ప్రభాతవార్త*

తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణలో కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరన్న గుడి వద్ద కురుమ కులస్తులు ఘనంగా నిర్వహించారు. డోలు చప్పుల్లతో ఊరేగింపుగా వచ్చి ఘనంగా వచ్చి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద కోరే కుమారస్వామి, గుడి పూజారి కోరే సుధాకర్, పిక్కల్ల సారయ్య, చేవెల్ల మల్లయ్య, అల్లి చేరాలు, కంచ రాజేందర్, కోరే రాంబాబు, మదిర కోంరయ్య, కంకల మదు, కృష్ణమూర్తి, కంబాల రాజయ్య, ఎగ్గటి కుమారస్వామి, ఎగ్గటి రమేష్, అమృత అశోక్, కెంచ లక్ష్మణ్, పోతరాజు రవిభాస్కర్, బండి మల్లయ్య, గుంటి గట్టయ్య, విరముష్టి కోమురయ్య, నరిగే సమ్మయ్య, బుర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

*భూపాలపల్లి, జూలై 06, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు కార్యక్రమ కన్వీనర్ మునేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు దొంగల రాజేందర్ హాజరై ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూరాష్ట్రభక్తికి ప్రతీక డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ ఏకత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానాయకుడు అనేక దేశం – ఒక నిబంధన – ఒక ప్రధాని" అనే నినాదాన్ని ముందుంచారు. ఆర్టికల్ 370 కు వ్యతిరేక పోరాటం జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి (ఆర్టికల్ 370)కు వ్యతిరేకంగా ఉద్యమించి, జైల్లో ఉన్నప్పుడు ఆయన మరణించారు అని వారు అన్నారు. ఆయన బలిదానమే ఆర్టికల్ 370 రద్దుకు ప్రేరణ అయిందని, భారతీయ జనసంఘ్ స్థాపకుడు1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి భారతదేశంలో జాతీయవాద రాజకీయాలకు బీజం వేశారు.నేడు బీజేపీ అతని భావజాలాన్ని భుజానకెత్తు అభివృద్ధి సాధిస్తోంది. అద్భుతమైన విద్యావేత్తికొద్దీ వయసులో కోల్‌కతా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అయ్యారు. విద్య రంగంలో వలు సేవలు అందించారు.జాతీయ ఐక్యతకు నడకబాట దేశాన్ని విభజనకు గురిచేసే విధానాలకు, ప్రత్యేక హక్కులకు తీవ్రంగా వ్యతిరేకించారు. సమానత్వానికి, భారత రాజ్యాంగ విలువలకు ఆయన మార్గదర్శకత్వం ఇచ్చారు. బలిదానం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. జూన్ 23 – ముఖర్జీ బలిదాన దినోత్సవం,జూలై 6 –జన్మదినోత్సవంతఈ రెండు రోజులు బీజేపీకి ప్రేరణాత్మకమైనవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల మధుసూదన్ రెడ్డి, తుమ్మేటి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

**భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ**

*గణపురం జూలై 6 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా ఏడాది లో తొలి పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# పేదలకు వైద్య భారం కాకుండా సీఎం ఆర్ఎఫ్‌తో ప్రభుత్వం భరోసా

### ఉరుమడ్లలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన శాసన మండలి చైర్మన్ గుత్తా



**చిట్యాల రూరల్, జూలై 06 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్యం భారం కాకుండా, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. సంబంధిత పత్రాలతో బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేయగా రూపని లక్ష్మమ్మకు రూ.1,00,000, సాగర్ల పద్మకు రూ.16,500, గంగాపురం వెంకటేశంకు రూ. 21,000 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం ఉరుమడ్లలోని తన నివాసంలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సీఎం సహాయనిధి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, కురుపాటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ గౌడ్, మర్రి రమేష్, రూపని ఎల్లయ్య, రూపని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది

### బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న



**చిట్యాల రూరల్, జులై 06, ప్రభాతవార్త :** దేశం కోసం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ సభ్యుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ మహాసభ కేవలం రాజకీయేతర శక్తిగా కాకుండా జాతీయ అభివృద్ధికి పాల్పడాలని భావించి, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే రాజీనామా చేసి భారతీయ జనసంఘ్ అనే కొత్త పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. భారతదేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలనే అభిమతంతో ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా ఉద్యమించిన శ్యామ ప్రసాద్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో విధాన్, దో నిషాన్ నహీ చలేగా అంటూ నినదించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆ దిశగా జమ్మూకాశ్మీర్‌కి పయనమైన ఆయన అక్కడి అధికారులచే అరెస్టయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో జైలులోనే మృతి చెందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఉపాధ్యక్షులు గుంటోజు నాగాచారి, శివకోటి ప్రవీణ్, మోర ధనుంజయ్, పీక మహేష్, పీక నరేష్, యాదయ్య, అశోక్ గౌడ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవమ్మ మారెమ్మ దేవాలయంలో అభివృద్ధి పనులకు భూమిపూజ

*చిట్యాల రూరల్, జూలై 06, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీ  మ్మదేవి మారెమ్మ అమ్మవార్ల దేవాలయం ప్రాంగణంలో ఆగ్రామానికి చెందిన డాక్టర్ బొమ్మిడి సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు బొమ్మిడి రమణారెడ్డి, బొమ్మిడి భాస్కర్ రెడ్డిలు స్వంత నిధులతో చేపట్టనున్న స్టోర్ రూం, అమ్మవార్ల గద్దెకు స్లాబ్ నిర్మాణ పనులకు ఆదివారం గ్రామస్తులతో కలిసి వారు ఆలయ పూజారుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు అమ్మవార్లను దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభి వృద్ధిలో ఆధ్యాత్మికతకు విశేష స్థానం ఉందని, అమ్మవార్ల ఆశీస్సులతో మరిన్ని మంచి పనులు చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి స్వయంగా ముందుకు వచ్చి నిధులు అందించడాన్ని గ్రామస్తులు హర్షంతో స్వాగతించారు. ఇలాంటి మంచి కార్యాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

*పెద్దవూర జూలై 6 ప్రభాతవార్త*



పెద్దవూర మండల కేంద్రంలో విగ్రహాల కూడలి యందు విగ్రహాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దవూర మండల తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అల్పెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొని స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు. విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు దళితరత్న పులిమల కృష్ణారావు మాదిగ మాట్లాడుతూ సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతానికి విశేషంగా సేవలు అందించారు అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొంగరాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య, బైండ్ల జామెడిక సంఘం అధ్యక్షులు కోక దేవదాసు, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ, కలకొండ మోహన్, జంగాల దామోదర్ తదితరులున్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

*హాలియా ప్రభాతవార్త జూలై 6:*



తొలి ఏకాదశి సందర్భంగా అనుముల మండలంలో ప్రజలు తెల్లవారుజాము నుంచే కృష్ణ నదిలో స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆయా దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీలోని వెంకటేశ్వర స్వామి, శివాలయం, సీతారామాంజనేయ స్వామి, సాయి మందిరంలో పెద్ద ఎత్తున భక్తులు అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా సాగర్, ఎడమ కాల్వ తదితర ప్రాంతాల్లో కృష్ణ నదిలో స్నానాలు ఆచరించారు.

## నేరాలు-దారుణాలు

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం: చిట్టిప్రోలు యాదగిరి

*హాలియా, ప్రభాతవార్త, జూలై 6:*




ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. ఆదివారం హాలియాలో లైన్స్ క్లబ్, ఆదిత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చెవి ముక్కు గొంతు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పాటుచేసిన ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. వైద్య శిబిరానికి సహకరించిన ఆదిత్య హాస్పిటల్ ఎండి రవీందర్ రెడ్డిని, డాక్టర్ కర్ణ రవీందర్ రెడ్డిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది పాల్గొన్నారు. కార్యక్రమంలో హాలియా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శి సక్కు నాయక్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు నులక వెంకట్రెడ్డి పేలపుడి బాలకృష్ణ, తరి రాము ,రామాంజి రెడ్డి, కృష్ణయ్య, పోలా వెంకటేశ్వర్లు మంచుకొండ శ్రీనివాస్, సంతోష్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి గుత్తాకు ఆహ్వానం

*చిట్యాల రూరల్, జూలై 06, ప్రభాతవార్త :*



వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 3న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ఆర్యవైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన నివాసంలో వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ ఆసంఘం నాయకులతో కలిసి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వైశ్యులకు తగిన ప్రాతినిధ్యం లభించేందుకు సహకరించాలని, అలాగే వైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు బుక్క ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాసు, మండల అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాస విద్యాసాగర్, శ్రీబాలనరసింహ స్వామి దేవాలయ చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూరుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబ జగ్జీవన్ రాం వర్ధంతి వేడుకలు



**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 6** బారతదేశ మాజి ఉప ప్రదాన మంత్రి డా"భాబు జగ్జీవన్ రాంగారి వర్ధంతి సందర్భంగా ఈరోజు నకిరేకల్ లోని ఆయణ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య,, పట్టణ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి క్రృష్ణా రెడ్డి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి సతీష్ కుమార్,ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వసతులతో అనంతగిరి పోలీస్ స్టేషన్ నిర్మిస్తాం

## స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

అనంతగిరి జులై 06 ప్రభాత వార్త: మండల కేంద్రంలోని శాంతినగర్ రోడ్డున నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ కు సంబంధించిన స్థలాలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు రెండు ఎకరాల స్థలం కేటాయించామని, ఆధునిక వసతులతో అనంతగిరి పోలీస్ స్టేషన్ను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. మండలంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు



అందించాలన్న లక్ష్యంతో పోలీస్ స్టేషన్ ను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. రూ2 కోట్ల 40 లక్షల వ్యయంతో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ జరుగుతుందని, ఆధునిక సాంకేతికతో పూర్తి స్థాయి వసతులతో నిర్మిస్తున్నామని తెలిపారు. నిరు పేద, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలతో పాటు సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలనే మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, ఆర్డిఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో హిమబిందు, సంబంధిత అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, బానోత్ బాబు నాయక్, కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరావు, వెంపటి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, హనుమంతుల వెంకటయ్య, దస్తగిరి, సత్యనారాయణ రెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవదాయ శాఖ చైర్మన్ తీగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సేవలను ప్రభుత్వం గుర్తించాలి

కోదాడ, జులై 6, ప్రభాతవార్త:!! రాష్ట్రంలోని వేలాది ప్రైవేట్ టీచర్లు అధిక మంది అతి తక్కువ జీతాలకు విద్య సేవలందిస్తున్నారు. అయినా వారికి ప్రభుత్వ పరంగా గుర్తింపు లేకపోవడం బాధాకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి, వారి సేవలను గుర్తించి, అన్ని రకాల సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక తేజ విద్యాలయంలో జరిగిన టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రైవేట్ టీచర్లకోసం ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. అలాగే రిజిస్ట్రేషన్ చేసి




అందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. రాజీవ్ యువకిరణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డ్స్ వంటి సంక్షేమ పథకాలలో కూడా ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ కి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రైవేట్ టీచర్ల సంక్షేమానికి ప్రత్యేకంగా "టీచర్స్ వెల్ఫేర్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ టీచర్ల పిల్లలకు విద్యా రుణాలు, స్కాలర్‌షిప్‌లు అందించాలన్నారు. టిపిటిఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్ల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది. వారిని వెనుకకు నెట్టే విధంగా వ్యవహరించకుండా ప్రభుత్వం భవిష్యత్తు దృష్టితో నిర్ణయాలు తీసుకోవాలి అన్నారు. ప్రైవేట్ టీచర్లకు వేసవి కాలంలో మొత్తం జీతం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అన్ని విద్యా సంస్థలు తప్పక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షు రాలు నాగమణి, కోశాధికారి బత్తిని శ్రీనివాస్, జిల్లా నాయకులు కె.వి. సార్, రాజా రమేష్, శ్రీనివాస్, మల్లికార్జున్ సతీష్ ఎషియాన్ తాజ్ బర్ర శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

మునగాల జూలై 6 ప్రభాతవార్త కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరంకుశత్వంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయస్థాయిలో జులై 9న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మునగాల అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో సిపిఎం పార్టీ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రిశ్రీరాములు, మాట్లాడుతూ వందేళ్ళ పోరాడిసాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు మేలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు. కార్మిక వర్గానికి నష్టదాయకమైనటువంటి కార్మికుల శ్రమ శక్తినికారుచౌకగాపెట్టుబడిదారులకు దోచిపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అలాగే కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలనుమరింత దూకుడుగా అమలు చేస్తుందని తెలిపారు. జూలై 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండల వ్యాప్తంగాకార్మిక వర్గం, అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులుమార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల .కోటేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల .ప్రభాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఐఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల. శ్రీనివాస్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్ సీతారాం, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి .స్వరాజ్యం, ఏఐటియూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్కే .సైదా, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూనయ్య, రామకృష్ణారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ, వెంకటేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము ఈదరావు, చింతకాయల నాగరాజు, ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు పచ్చిపాల శ్రీనివాస్, నాగార్జున చారి, ఏఐటియూసీ ఎలక్ట్రిసిటీ యూనియన్ మహేష్, కరుణాకర్, హమాలి వర్కర్స్ యూనియన్ అనంతు మైసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ వేడుకలు



మునగాల జూలై 9 ప్రభాతవార్త మండల పరిధిలోని బరాకత్ గూడెంలో మొహరం సందర్భంగా పీర్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత వారం రోజులుగా పీర్లగుండం వద్ద పీర్ల పండుగను చేసుకొని మొహరం రోజు పీర్లతో గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈ వేడుకల్లో సమిష్టిగా పాలుపంచుకోవడంతోపాటు హిందువులు కూడా సోదరుభావంతో మెలుగుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా జగన్నాధపురం, మాధవరం, బరాకత్ గూడెం ఆకు పాముల, ముకుందాపురం, నరసింహులగూడెం తదితర గ్రామాల్లో పీర్ల పండుగ జరుపుకున్నారు.




## మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

నడిగూడెం, జులై 6, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రాపురం, రామాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్ఠతో అభిషేకాలు పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగి సాయి.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడెం, జులై 6, ప్రభాతవార్త: నేడు నడిగూడెం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. లెవెన్ కె.వి రామాపురం ఫీడర్ పరిధిలో లైన్లో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామాపురం, ఈకే పేట, తండా, తెల్లబెల్లి గ్రామాలలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలగనున్నందున వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## ప్రమాదకరంగా మారిన గుంట



నడిగూడెం, జులై 6, ప్రభాతవార్త: నడిగూడెం నుండి బరాకత్ గూడెం వెళ్లే మార్గమధ్యంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంట ప్రమాదకరంగా మారింది. వర్షానికి గుంతలో నీరు నిల్వ ఉండే వాహనాల రాకపోకలతో మరింత పెద్దగా తయారైంది. రాత్రి వేళల్లో దగ్గరికి వచ్చేంతవరకు గుంత కనిపించకపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యము ఈ రహదారి గుండా బరాకత్ గూడెం, కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాలకు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రహదారిపై పడిన గుంట వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. రామచంద్రపురం నుండి బరాకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో టిప్పర్లు విపరీతంగా తిరుగుతున్నాయి. ఈ క్రమంలో వాహనాల రాకపోకల సంఖ్య మరింత పెరిగింది. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వర్షం కురిసినప్పుడల్లా నీరు గుంతలో నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. గతంలో అధికారులు తాత్కాలిక మరమ్మతులు జరిపి వదిలేశారు. తిరిగి యధాస్థితికి చేరింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు

నడిగూడెం, జులై 6, ప్రభాతవార్త: వర్షాకాలం ఆరంభమై వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు సిబ్బంది చర్యలు చేపట్టారు. అతిసారా వ్యాపించకుండా, దోమలు పుట్టకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది ఆదేశిస్తున్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూస్తున్నారు. కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. గృహాల్లో కూడా నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు సూచనలు చేస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

*బీనగర్, జూలై 6 ప్రభాతవార్త*

:ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. బిజెపి మండల ఉపాధ్యక్షులుగా బర్ల ఐలయ్య, బానోత్ బాల్య నాయక్ అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి మండల కార్యదర్శిగా మోటే మహేష్, బింగి మైపాల్ రాంపల్లి రేణుక కోశాధికారిగా పాదం గణేష్ అను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలను ఆదర్శాలకు అంకితమై, నీతి నిజాయితీగా క్రమశిక్షణ చిత్తశుద్ధితో పనిచేయాలని అందరిని కలుపుకొని పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల కిసాన్



మోర్చా అధ్యక్షులు గాదే లింగారెడ్డి, సీనియర్ నాయకులు ముస్కే సుధాకర్ రెడ్డి, కసగొని కొండల్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బిట్ల రవి, మండల కార్యవర్గ సభ్యులు గూడూరు బాల్ రెడ్డి, ఆదిరాల అశోక్, దుంప శ్రీధర్ రావు ఎల్లంల శ్రీశైలం, ధర్నా బోయిన ప్రసాద్, యువ మోర్చా ఉపాధ్యక్షులు కోటి ప్రదీప్ గౌడ్, తంతరపల్లి అమర్ లింగం గౌడ్, కురిమిండ్ల భాస్కర్ గౌడ్, బర్మా గణేష్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేని

*భువనగిరి రూరల్ జూలై 06 ప్రభాతవార్త*



:సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా అనేక సేవలందించారని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు అందరికి అందేవిధంగా కృషి చేసిన మహనీయుడని అన్నారు. విద్య పట్ల ప్రతీఒక్కరు శ్రద్ధ పెట్టాలని, విద్య ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు పోయేందుకు అవకాశం ఎక్కువ ఉన్నదని, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా సమాజంలోని అంతరాలు దూరం అవుతాయని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ లు ఆనాడే ఎంతో మేధో సంపత్తితో సామాజిక మార్పు కోసం బాటలు వేశారని, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్ ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జ్ బీరు మహేంద్రర్ మాదిగ, నాగారం అంజయ్య, బర్రె సుదర్శన్, బండారు రవి వర్ధన్, సిర్పంగ శివలింగం, దుబ్బ రామకృష్ణ, కడ్తాల శ్రీనివాస్, ఏవి కిరణ్ కుమార్, బానోత్ భాస్కర్ నాయక్, పల్లర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం అభివృద్దే మా లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త*

:కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృష చేస్తామని జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో ఆదివారం జిల్లా కుమ్మరి సంగం ఆధ్వర్యంలో కుమ్మరి సంగం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, సభ్యులు గుమ్మడి రమేష్, చిన్నగారి కృష్ణలు హాజరై నూతన మండల కన్వీనర్ గా సిలివేరు నరసింహ, కోకన్వీనర్ లుగా ఎదునూరి నరేష్, కొయ్యడ లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ, దొమ్మాటి శ్రీశైలం, తాడూరి సత్యం, సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్, తాడూరి పాండు, తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్లను ఎన్నుకున్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, తాడూరి గణేష్, తాడూరి రాజ్ కుమార్, గుమ్మడెల్లి భాస్కర్, తాడూరి సత్యనారాయణ, గంగదారి జంగయ్య, తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

*భువనగిరి రూరల్ జులై 06 ప్రభాతవార*

:త్యాగానికి ప్రతిరూపమైన ఏకలవ్యుని జయంతి సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, ఆధ్వర్యంలో ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై కుర్రు, జై జై కుర్రు, కృషి ఉంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదని నిరూపించిన మహావీరుడు, త్యాగానికి నిలువెత్తు ప్రతిరూపమైన ఏకలవ్యుని ధీరత్వాన్ని, త్యాగనిరతిని గుర్తు చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నలగొండ వీరన్న, గుండ్రాతి రవి, ఉన్నారు.



# ఘనంగా మొహరం వేడుకలు

*ఆత్మకూరు (ఎం), జూలై 6 ప్రభావవార్త:*



మండలంలో పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కులమతాలకు అతీతంగా వేడుకలను జరుపుకున్నారు. ఉదయం పీర్ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం గ్రామాలలో పీర్లను ఊరేగించారు. యువకులు అలావ్ చుట్టూ ప్రదక్షి ణలు చేసి పాటలు పాడారు. పీర్లు ఎత్తుకున్నవారు పీర్ల ఊరేగింపులో పూనకాలతో ఊగిపోయారు. భక్తులు పీర్లకు దట్టీలు, ప్యాతాలు సమర్పించారు. సాయంత్రం పీర్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, మాజీ సర్పంచ్లు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# హైకోర్టు న్యాయమూర్తి ని కలిసిన నాయకులు

*బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త:*



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వాకిటి రామకృష్ణారెడ్డి ని ఆదివారం మండల నాయకులు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాకిటి రామకృష్ణ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ కవాడపు శివ రెడ్డి, మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, కడెం సాయిలు, సోమారం శంకర్, టీజీ జస్వంత్ సింగ్, తంతరపల్లి రామచందర్ గౌడ్, కందాడి బాల్ రెడ్డి, బొబ్బిలి ఆంజనేయులు, దొడ్డి జంగయ్య, కనక బోయిన రాజమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

*బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త*



:తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల కమిటీ ఎన్నికలను నియోజకవర్గ పరిశీలకులు గుమ్మడి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా జొన్నవాడ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా దుందిగల రామస్వామి, రావుల బసవయ్య, ప్రధాన కార్యదర్శిగా మోటి వీరేశం, కోశాధికారిగా గడ్డమీది సత్యనారాయణ, చిలువేరు బాలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి సురకంటి జంగారెడ్డి, కొలను అనంతరెడ్డి, బాలయ్య, శ్రీను, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం, ఒకే చట్టం ఉండాలన్నదే ముఖర్జీ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త*

:శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాంలు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ నహి చలిగే అని నినదించి కాశ్మీర్ యొక్క ప్రత్యేక ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించరని, జనసంఘ్ ప్రారంభించి మొదటిసారి ముగ్గురు పోటీ చేయగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ గెలుపొందారని విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ముఖర్జీ దేశ మహోన్నతమైన వ్యక్తులలో ఒకరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్వి శ్రీనివాస్ గౌడ్, పాదరాజు ఉమా శంకర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, రత్నపురం శ్రీశైలం, తాడూరి బాల శంకర్, కిషన్ జి, మల్లారెడ్డిపాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా తొలి ఏకాదశి

**చండూరు రూరల్,6జూలై,(ప్రభాతవార్త):**

తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆదివారం స్వామివారికి అభిషేకాలు,పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశానుసారం దేవాలయ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రావి,మర్రి,వేప,కానుగ,ఖర్జూర చెట్లను నాటారు. భక్తులకు దేవాలయ కమిటీవారు తీర్థ ప్రసాదాలు



అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు,ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి,ధర్మకర్తలు బోయపల్లి రాములు, జిల్లా నరసింహ,కురుపాటి వెంకటమ్మ,ముత్తయ్య,ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి,మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి,చండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురుపాటి శేఖర్,గుండ్రెడ్డి సంజీవరెడ్డి,గుండ్రెడ్డి సురేందర్‌రెడ్డి,కురుపాటి సుదర్శన్,కురుపాటి నాగరాజు, భూతరాజు లింగయ్య,నాంపల్లి వెంకటేష్,ఆలయ అర్చకులు కారువంగ శంకర్‌శర్మ,హరిప్రసాద్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మర్రిగూడ,6జూలై,(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం హైద్రాబాద్‌లోని కర్మన్‌ఘాట్ శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించారు.ఒకరినొకరు పలకరించుకుంటూ నాటి స్మృతులను,బాల్యంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపొంగిపోయారు.26 సంవత్సరాలు సంవత్సరాలు గడిచిపోయాయంటే నమ్మశక్యంగా



లేదంటూ నాటి జ్ఞాపకాలతో ఆనందించారు.బ్యాచ్ గుర్తుగా ఒకరికొకరు తోడున్నామంటూ నిధిని ఏర్పాటు చేసుకుని ఆపదలో ఉన్న తోటి స్నేహితులకు భరోసా కల్పించాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి ,మల్లప్ప, గులాంనబి మహ్మద్,జీవిత,పూర్వ విద్యార్థులు మాధవాచారి,భావనాఋషి,ప్రభాకర్,ఆకుల సాయికుమార్,గిరి ప్రసాద్,కట్కూరి ఆంజనేయులు, గునగంటి యాదయ్య,ఈద కృష్ణ,కొడిచెర్ల రవి,గుడ్డేటి యాదగిరి,సతీష్‌రెడ్డి, వెంకటయ్య,సూర్య,తదితర పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి వేడుకలు ..దేవాలయల్లో భక్తులతో కిటకిట

**చండూరు,6జూలై,(ప్రభాతవార్త):**

చండూరు మండలంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకను పురస్కరించుకుని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం తెల్లవారు జామునుంచి భక్తులతో ఆలయాలు కిటకిటలా డాయి.చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో,శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో,వెంకటేశ్వర స్వామి దేవాలయం, సంతాన సుబ్రమణ్యస్వామి, మండలపరిధిలోని తుమ్మల పల్లి శ్రీరామలింగేశ్వర వ్మామి ఆలయం, చామల పల్లి గ్రామంలోగల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక



పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కొన్ని ఆలయాల్లో సామూహికంగా శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. లకినేనిగూడెం ఆలయంలో దేవాలయ చైర్మన్ సామ యాదవరెడనఇడ ఆధ్వర్యంలో ఆలయ పూజారి పున్న వేణు పూజలు నిర్వహించారు. వ్రతం పూజలో చొప్పరి లింగయ్య ,కారింగు రాజు,సామ



రామిరెడ్డి,బాచుపల్లి కిషన్‌రావు దంపతులు పాల్గొన్నారు.బిజెపి జిల్లా నాయకులు,తెలంగాణ ఉద్యమ నాయకులు కళ్లెం సురేందర్‌రెడ్డి సుజాత దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల్లో దేవాలయ కమిటీ చైర్మన్‌లు, కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆందోళనకు కారకులైన డీలర్లపై కఠిన చర్యలు



**కోదాడ, జులై 6, ప్రభాతవార్త:**

కోదాడ పట్టణంలో రైతులకు యూరియా అమ్మకాలను నిలిపివేస్తామంటూ ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులు తీర్మానం చేసి రైతులను ఆందోళనకు గురి చేసిన నేపథ్యంలో సదరు కారకులపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వానకాలం రైతులు సాగు చేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, డీలర్లు యధావిధిగా యూరియా అమ్మకాలు జరుపుతారని ఆయన తెలిపారు. ఈ సీజన్లో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు సకాలంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా యూరియా అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందెందుకు కారకులైన వారిపై,యూరియాను బ్లాక్ చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు రజని, రాజు, పాల్గొన్నారు.

## మునగతోటతో రైతులకు జీవనోపాధి



**నాంపల్లి,6జూలై,(ప్రభాతవార్త):**

ఉపాధిహామీతో మునగతోట రైతులు జీవనోపాధి పొందవచ్చని నేషనల్ మానిటరింగ్ సభ్యులు కెజి.సలీం కుమార్,పిఆర్.సలియోన్ అన్నారు. ఆదివారం రేఖ్యతండా గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఉపాధిహామీ నిధులతో నిర్మాణంచేసిన బిల్డింగ్ అంగన్వాడీ తదితర వాటిని పరిశీలించారు.పెన్షన్‌దారులతో మాట్లాడి పెన్షన్ సమయానికి అందుతుందా అడిగి తెలుసుకున్నారు.ఉపాధిహామీ పథకం ద్వారా నర్సరీ,పండ్ల పెంపకం,మునగతోట పనులను పరిశీలించారు. మునగ తోట పెంపకంతో జీవనోపాధి మెరుగుపడుతుందని ,హైద్రాబాద్ మార్కెట్‌లో వీటి విక్రయాలు బాగుంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నవీన్‌కుమార్,ఎంపిడివో శర్మ,ఎమ్మార్వో ఝాన్సీ, ఏపివో గుంటుక వెంకటేశ్వర్లు,ఏపిఎం వినోద్ కుమార్,పంచాయతీ కార్యదర్శి మంజుల, లింగయ్య, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద విద్యార్థులకు నోట్‌బుక్స్‌పంపిణీ

**చండూరు,6జూలై,(ప్రభాతవార్త):**



చండూరు మున్సిపాలిటీలోని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని కాంతి ఫౌండేషన్ స్థాపకులు కందుకూరి రాము సహకారంతో నోట్‌బుక్స్,పాఠశాల ఉపకరణ సామాగ్రీ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ,తండు వెంకన్న,గంజి హరిదాస్,గంట వెంకన్న,విద్యార్థులతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మొహర్రం పండుగ మతసామరస్యానికి ప్రతీక

## ...ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి





**చండూరు రూరల్,6జూలై,(ప్రభాతవార్త):**

మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఇడికుడ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన మొహర్రం పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సవారీ(పీరు)లకు దట్టీలు కట్టి శారా సమర్పించారు.అనంతరం సవారు ఎత్తి భక్తులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకన్నయాదవ్,పల్లె వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతరాజు ఆంజనేయులు,గ్రామ పెద్దలు మహ్మద్ గని,కడారి లక్ష్మణ్‌యాదవ్,పంతంగి గిరి గౌడ్,నల్లగంటి మల్లేశం,సాపిడి రాములు,గండూరి జనార్థన్,తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో తొలి ఏకాదశి వేడుకలు



**కొండమల్లేపల్లి,6జూలై,(ప్రభాతవార్త):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం రోజున తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో సందడి నెలకొంది.ఆలయ కమిటీవారు సత్యనారాయణస్వామి వ్రంత నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశిస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పూజారులు గణపతి శర్మ,జయప్రకాష్ శర్మ,ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి,కమిటీ సభ్యులు ఊట్కూరి వేమన్‌రెడ్డి,మైల బుచ్చిరెడ్డి,నీలా లక్ష్మయ్య,కేసాని లింగారెడ్డి,రంగారెడ్డి,దాసిరెడ్డి,వాసికర్ల రమేష్,రావుల సత్యనారాయణ,బూడిత మల్లేష్‌యాదవ్,బత్తుల పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాడు హామి... నేడు నేరవేరిన వేల...

**ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ ప్రభాతవార్త జూలై 06** ఆదివారం నాడు నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో మంజూరైన 42 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ మండలం తాటికల్లు గ్రామంలో దళిత వాడలో సన్న బియ్యంతో భోజనం పెట్టిన పుష్ప అనే నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం గతంలో హామీ ఇచ్చారు. నేడు తాటికల్లు గ్రామంలో మొట్టమొదటగా పుష్ప ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని పుష్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇచ్చిన మాటని నిలబెట్టుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాడని చాలా ఆనందంగా ఉందని పుష్ప తెలిపింది. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్న తమకు ఎమ్మెల్యే ముందుంటానని హామీ ఇచ్చి తమ సమస్యలను పరిష్కారం చేశాడని పుష్ప తెలిపింది.. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం కి 3500 ఇండ్లలను మంజూరు చేశారు..తాటికల్ గ్రామానికి 42 ఇండ్లు మంజూరు చేశాం..ఈ రోజు తెలంగాణ ప్రతి పేద వారికి ఇండ్లలను ఇస్తున్నాంగడిసిన 10 సంవత్సరాలో




డబుల్ బెడ్ ఇండ్లను ఇవ్వలేదు..మరోక 3500 ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం..పేద వారి సంక్షేమ కోసం ప్రభుత్వం పనిచేస్తుంది.. కాల్లేశ్వరం ప్రాజెక్టు కు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి,కేవలం 50 వేల ఎకరాలకు సాగునీరు అందించారు. సన్నబియ్యం, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నాం, 500 ఉచితంగా గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రూణపాఫీ, రైతు భరోసా ఇచ్చినాం ఈ ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా నిలబడాలని కోరారుఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాథగోని కొండయ్య మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే వేముల**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 6** కేతేపల్లి మండల పలు గ్రామాల్లో రేపు అనగా 07!!07!!2025 సోమవారం రోజున మన ప్రియతమ నేత నకిరేకల్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వేముల వీరేశం, కేతపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన, ముగ్గు పోసే కార్యక్రమం కలదు, కావున లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ,మహిళా, కిసాన్, ఎస్సీ సెల్, బీసీ, సెల్ అన్ని విభాగాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవికంపసాటి నివాస్ యాదవ్ కేతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

# రైతులకు కనీసం ఎరువులు కూడా ఇవ్వలేని దద్దమ్మది కాంగ్రెస్ ప్రభుత్వం

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 6** కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా లేదు, రైతు రుణమాఫీ లేదు, కనీసం ఎరువులు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విమర్శించారు, ఆదివారం నాడు కేతేపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు, కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో ఆనాటి రోజులు గుర్తొస్తున్నాయన్నారు, ఎరువుల కోసం అన్నదాతలు చెప్పులు లైన్లో పెట్టి ఎరువులు తెచ్చుకున్న రోజులు నేడు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని మండిపడ్డారు, ఎరువులు సరఫరా చేయలేక అధికారులు చేతులెత్తేసారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సకాలంలో పంట పెట్టుబడిసాయం ఇవ్వకపోయినా కనీసం అప్పు తెచ్చి వ్యవసాయంచేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువొచ్చిందనీ ఘాటుగా స్పందించారు, ప్రభుత్వం అడిగినట్టు ఆధార్ కార్డులు ఇచ్చినా, రైతుకి కనీసం బస్తా ఎరువు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉన్నదనీ, రాష్ట్ర వ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఎందుకుంది రైతులకు వివరించాలనీ డిమాండ్ చేశారు, ఇది కాలం తెచ్చిన కరువు కాదనీ ఇది పక్కా కాంగ్రెస్ తెచ్చిన కరువే అని ఫైర్ అయ్యారు, కరెంట్ కోతలతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, లో ఓల్టేజి సమస్యతో రైతుల పొలాల వద్ద మీటర్లు కాలిపోతున్నాయన్నారు, కేసీఆర్ పాలనలో ఈ సమయానికంటే ముందే నకిరేకల్ మూసీ ప్రాజెక్టు నీటిని విడుదల చేసామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సమయం దాటినా నీటిని విడుదల చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాచ కొండ శ్రీనివాస్, కేతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి, బొబ్బనీ సురేష్, బంటు మహేందర్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్త నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వద్దు వద్దు మద్యం డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు

**రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో.....!!**



**ప్రభాతవార్త నకిరేకల్ జులై 6** ఈరోజు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలో వారసంత సందర్భంగా మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు మధ్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ చేతిలో మైక్ పట్టుకుని ఫ్లెక్సీ తో విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో పట్టణవాసులు సద్దాం హుస్సేన్ ,శివరం తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ

*చిట్యాల, జులై 6, ప్రభాతవార్త*


కార్మిక వర్గానికి ఇబ్బంది గా ఉన్న కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులతో కలిసి జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. అన్ని జాతీయ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిపే సార్వత్రిక సమ్మె లో కార్మిక, కర్షక, సంఘాల అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటీయు అధ్యక్షులు సయ్యద్ అజీజ్, కొత్తపల్లి శ్రీను, శివ, నడిగోటి అంజయ్య, పండుగ క్రిష్ణ, జడల రామలింగయ్య, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, లోడే విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన అన్నేబోయిన సుధాకర్

*శాలిగౌరారం. ప్రభాతవార్త. జులై 6*



శాలిగౌరారం మండలం ఊట్కూర్ గ్రామంలో ఆదివారం రోజు వేముల రావలినగేష్ కి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మరియు ఊట్కూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుర్ర లింగయ్య, వేముల రామచంద్రు,పాకాల సతీష్,వేముల గోపి, వేముల సాయి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## జగ్జీవన్ రావుకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

*చిట్యాల, జులై 6, ప్రభాతవార్త*



బాబు జగ్జీవన్ రావ్ 39 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎ . ౧ ౧ నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎద్దులపూరి కృష్ణ, బొబ్బలి రామిరెడ్డి, ఏర్పుల పరమేష్, దేవనక పెద్దలు, గంగాపురం గణేష్, రెమడాల మధు, పోషబోయిన నరసింహ, దేశబోయిన రాజేష్, ఇమ్రాన్ తదితరులున్నారు.

## తేజ్ దీప్ కౌర్ మీనన్ కు ఘన స్వాగతం

*చిట్యాల, జులై 6, ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ సిక్ సొసైటీ చైర్మన్, విశ్రాంత డిఐజి తేజ్ దీప్ కౌర్ మీనన్ స్థానిక సిక్కు కుటుంబాలల్లో పర్యటించి వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి దీన స్థితి చూసి చలించి పోయారు,భజన్ కౌర్ గుండె ఆపరేషన్ ఖర్చులు పూర్తిగా భరిస్తానని, తక్షణ సహాయం కింద ఐదువేలు రూపాయలను అందించారు. బహదూర్ సింగ్, స్థానిక శిక్కులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.




# పండుగలకు నాంది తొలి ఏకాదశి

## హనుమంతుడికి విశేష అభిషేకాలు, సింధూర పూజలు నిర్వహన

**నల్గొండ రూరల్ జూన్ 06, ప్రభాత వార్త:** శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లిన రోజును తొలి ఏకాదశిగా పేర్కొంటారని ఆలయ అర్చకులు ప్రభాకర్ శర్మ తెలిపారు. ఆదివారం నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని విశేష అభిషేకాలు, సింధూర పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ.. మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లడం నుండి చాతుర మాస్య దీక్షలు ప్రారంభమవుతాయని, మరలా స్వామి వారు పుష్యమాసంలోశుద్ధ ఏకాదశి రోజున మేల్కొని తన భక్తులకు వైకుంఠ ఉత్తర ద్వారదర్శనం ద్వారా దర్శనం నుండి వైకుంఠ ప్రాప్తి కలిగి స్తారు, ఆరోజు నుండి ఉత్తరాన వెళ్లిపోయి దక్షిణాన మొదలవుతుందని అన్నారు. విశేషంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు, విష్ణుసహస్రనామ పారాయణాలు జరపడం విశేషం, ఇక్కడ నుండి శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం వినాయక చవితి దసరా పండుగలు మొదలవు తాయని అన్నారు. భక్తులు ఆంజనేయ స్వామి మొక్కు బడులు, కోరికలు తీర్చుకొని ఆలయ అబి వృద్ధికి ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.



# దేశ భవిష్యత్తుకు పాటుపడిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ

*కట్టంగూర్, జూలై 6, ప్రభాతవార్త,*

కట్టంగూర్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటు పడిన మహా నేత, విద్యావేత్త, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారత్ విభజన సమయంలో దేశ సమగ్రత్త కోసం తీవ్రంగా పోరాడిన గొప్ప మహానుభావుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జి అన్నారు. దేశం కోసం తన ప్రాణ త్యాగం చేసిన శ్యామ్ ప్రసాద్ జీ ఇవాళ తమకు స్ఫూర్తి దాయకులన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీలం నాగరాజుగౌడ్ , సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, పాదూరి వెంకట్ రెడ్డి,



ఒరుగంటి హరిబాబు, గున్నాల నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజుగౌడ్, మండల ఉపాధ్యక్షులు పులకరం నాగరాజు, పందుల యాదయ్య, ప్రధాన కార్యదర్శులు ఉట్కూరి చిరంజీవి, బసవోజు వినోద్, కొండా శివ, బూత్ అధ్యక్షులు పెద్ది సతీష్, ముదుసు శంకర్, ఆవుల అశోక్, గంజి ఆంజనేయులు, పెద్ది గణేష్, కొరివి నాగరాజు, సురిగి సైదులు, అంతటి రాజు, యరకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చి (గోపురం) ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ ఎమ్మెల్సీ కోటి రెడ్డి

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 07:**



మండల పరిధిలోని నాయకుని తండా లో శ్రీ రంగా నాయకా స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు తండా ప్రజల సహాయ, సహకారంతో సుమారు 12 లక్షల వ్యయం తో నిర్మించిన ఆర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం మానికి ముఖ్య అతిధులుగాతండా ప్రజల ఆహ్వాన మేరకు స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఎమ్మెల్సీ కోటిరెడ్డి విచ్చేసినారు. తదనంతరం గ్రామ ప్రజలు సాధారణంగా ఆహ్వానించి వారి చేతుల చేతుల మీదుగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి ఆర్చి ప్రారంభోత్సవం చేపట్టినారు... వీరితోపాటు మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, సి ఐ శ్రీను నాయక్ మండల ఉపాధ్యక్షులు లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మాజీ సర్పంచ్ కొండల్, మాజీ ఎంపీటీసీ హచ్చు నాయక్, శౌరి నాయక్, బిక్కు నాయక్, మేరావత్ నాగేందర్ నాయక్, మేరావత్ బిచ్యాలు నాయక్, మేరావత్ బిచ్చాలు, దేవుజా, స్వామి, మోతి, మోత్య, మధు, దస్రు, ముని నాయక్, రంగసాయి నాయక్, మేరావత్ బాలచందర్ నాయక్, పాండు రంగా, జబ్బార్, తదితర తండావాసులు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో యువత పాల్గొనాలి

*కట్టంగూర్, జూలై 6, ప్రభాతవార్త,*




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రత్యక్ష భాగ స్వామ్యంతో డి.వై.ఎఫ్.ఐ సంపూర్ణ మద్దతు తెలిపడం జరిగిందని, యువత పాల్గొని జయప్రదం చేయలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. డి.వై.ఎఫ్.ఐ కట్టంగూర్ మండల కమిటీ సమావేశం లో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయకుండా ఉన్న ఉద్యోగాలను పీకేశారనీ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి నిరుద్యోగ తీవ్రతను పెంచారన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా కో కన్వీనర్ గద్దపాటి రాణి, జిల్లా సహాయక కార్యదర్శి వడ్డగాని మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్ , అభినవ్, యనమల ప్రవీణ్, గంట మల్లేష్ పాల్గొన్నారు.

# డిండిలో హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ కు ఘన స్వాగతం

*డిండి, జూలై 6, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ నందు హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ శమీమ్ అఖ్తర్ కు మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ఏకాదశి పూజలు

*కట్టంగూర్, జూలై 6, ప్రభాతవార్త,*



ఆషాడమాసం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, పుష్పార్చన, ఏకాదశి హోమం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు శశిరేఖ, కొత్త రామమూర్తి శోభ దంపతులు, ఇల్లందుల రామ్మూర్తి సంధ్యా దంపతులు, రెడ్డిపల్లి సైదులు, సైదమ్మ దంపతులు, ఇల్లందుల మణెమ్మ, బండారు అరుణ్, జెల్లా ఇందిరమ్మ, మూడుదుడ్ల అండాలు, రాపోలు లక్ష్మి, గుండు రూప, పోగుల పూలమ్మ, బండారు నాగమ్మ, వోరుగంటి రమేష్, ఉష దంపతులు పాల్గొన్నారు.



# గాజుల భాస్కర్ కు నివాళులర్పించి ఎమ్మెల్యే వేముల వీరేశం

*శాలిగౌరారం. ప్రభాతవార్త. జూలై0 6*



శాలిగౌరారం మండలం ఇటుకులపహడ్ గ్రామానికి చెందిన తన మిత్రుడు గాజుల భాస్కర్ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లి సైదులు కాంగ్రెస్ శాలిగౌరారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైగుల్ల అవిలయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగాబాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

*మిర్యాలగూడ. జులై 6 ప్రభాతవార్త:*

భారత మాజీ ఉప ప్రధాని, కార్మిక, బడుగు బలహీన వర్గాల నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వే సి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుడిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు, కార్మిక వర్గ హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడన్నారు. చిన్నతనం నుండి అంటరానితనం సామాజిక వివక్షతను ఎదుర్కొన్న ఆయన దళితుల సమానత్వం కోసం అంకితమైన ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 1937లో బీహార్ శాసనసభ్యుడిగా ఎన్నికైన ఆయన రాష్ట్ర మంత్రిగా, అనంతరం కేంద్ర రక్షణ, వ్యవసాయం, సమాచార,ప్రసార



శాఖల మంత్రిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. దేశ రాజకీయాల్లోనే ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడిగా పలువు రి మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మొండి కత్తి లింగయ్య, కుంచం శీను,వెంకన్న, రమేష్ తదితరులున్నారు.

## డివిజన్ వ్యాప్తంగా తొలి ఏకాదశి పూజలు

*మిర్యాలగూడ. జులై 6 ప్రభాతవార్త*

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాడపల్లిలోని కృష్ణా మూసి సంగమ క్షేత్రంలో తెల్లవారుజామునే నదీ స్నానం ఆచరించి భక్తులు దేవతా మూర్తులను దర్శించు కున్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డాక్టర్ శరత్ బాబు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కపిల గోవులకు పూజలు చేశారు. కార్యక్రమంలో బొప్పన రత్నగిరి రావు,



సత్యనారాయణ, జయశంకర్, ఈట రాంచందర్ ప్రసాద్, ప్రధానార్చకులు గుంటూరు రాధా కృష్ణమా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

*సూర్యాపేట టౌన్, జూలై 06, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీ కాంత్ తెలిపారు. ఆదివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పిలుపుమేరకు ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంయుక్తకార్యదర్శి సోమ ప్రవీణ్ కుమార్ కుమార్తె నందిని పుట్టినరోజు సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ దేవాలయం లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు క్షీ ణించిపోతున్న పర్యావరణాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ఇంటితో పాటు మీ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటున అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్ కనకదుర్గ దేవాలయం కమిటీ ముప్పారపు బాబురావు, కంది బండ సూరయ్య, మిర్యాల కొండల్ రావు,ఉప్పల సత్యనారాయణ , చల్లా సత్యనారాయణ, బజ్జూరి శ్రీనివాస్, తూడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..

## 42 శాతం బీసీ రేజర్వేషన్ల అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి

*సూర్యాపేట టౌన్, జూలై 06, ప్రభాతవార్త:*

తెలంగాణలో గడిచిన 18 నెలల్లో 2 లక్షల కోట్లు అప్పు చేసి. రేవంత్ సర్కార్ వచ్చేనాటికి రాష్ట్రంలో ఉన్న నాలుగు లక్షల 70 వేల కోట్లు అప్పు 18 నెలల కాలంలో ఆరున్నర లక్షలకు పెరిగింది.60!! పైచిలుకు క్యాబినెట్ పదవులను నామినేటడ్ పదవులను అగ్రవర్ణాల చేతబట్టి సామాజిక న్యాయం గురించి మాట్లాడడం సభ బేనా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు, ఉద్యమించవలసిన సమయం వచ్చింది. బీసీ బిల్లులు గవర్నర్ ఆమోదం పొంది 42!! రిజర్వేషన్ తో నోటిఫికేషన్ వెళ్ళే దడ్నిచేం తవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ను నమ్మేదే లేదు. కామారెడ్డి డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేసే వరకు ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం ప్రతిఘటిస్తూనే ఉంటాం. రాష్ట్ర ప్రభుత్వం తమ కర్తవ్యాని సంపూర్ణంగా నిర్వహ్నిచ్చి బీసీ రాజ్యాధికార సమితిసూర్యాపేట జిల్లా బీసీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం బ్రహ్మాండపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ , సూర్యాపేట నందు అప్పం శ్రీనివాస్ నేత్రుత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం 29 జిల్లాలలో కమిటీలు పూర్తి చేశామన్నారు బీసీలను బలమైన సంఘటితశక్తిగా మార్చడానికి కోటి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టమన్నారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను సామాజిక ఉద్యమ సంఘాలను కుల సంఘాలను సరిగ్గా సామాన్యం చేయకుండానే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చేసిన అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు.జరుగుతున్న పరిణామాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి విధంగా తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర నాయకులు సట్ల ప్రభాకర్ మరియు రాష్ట్ర యువ నాయకులు సాయికిరణ్ పొడకంటి, రవి, కడారీ బిక్షం, చలమల నరి సింహులు, ఎల్లె సత్యనారాయణ, మిర్యాల గోపాలకృష్ణ, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు, చిలువేలు నరసింహ రావు, కరుణ కుమార్, పిల్లట్ల లింగయ్య, దాసరాజు జయరాజు, అంజి బాబు, ఆరాల రమేష్, బెల్లి వీరయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నేలచర్ల మధు, కళింగం, వనం శ్రీనివాస్, విష్ణు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుతో సొంతయింటి కల సాకారం

*మిర్యాలగూడ. జూలై 6 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుతో సొంతయింటి కల సాకారం అయిందని మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన కాతోజు కలమ్మ శ్రీనివాస్ దంపతులు అన్నారు. ఆదివారం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్బంగా గ్రామశాఖ అధ్యక్షులు బెడుదూరు వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటిని నిర్మించి వారి గౌరవాన్ని పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ మాతాజీ కి ఘన నివాళులు

*మిర్యాలగూడ. జులై 6 ప్రభాతవార్త*




మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కాకాని ఈశ్వరమ్మ మాతాజీ వర్ధంతి కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకములు జరిపిన అనంతరం, ప్రత్యేక పూజలతో పాటు శ్రీ సాయి సత్య వ్రతం నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జగన్నాథరావు సోమన్న జానకి రాముడు శ్రీనివాస బాబు విక్రం రవికిరణ్ అంజిబాబు వాసు తదితరులు పాల్గొన్నారు

## మొహరం ముగిసిన మొహరం వేడుకలు

*బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల పండుగ వారం రోజులు పాటు కొనసాగింది. హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. భక్తులు పీర్లకు బట్టీలు సమర్పించి మాలిజ మటికీలతో ఫాతిహాలు ఇచ్చి ముక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మండలంలో ని కొండమడుగు పీర్ల చావడి వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్ద సంఖ్యలో భక్తులు అలావ్ చుట్టుగా చిందులు తొక్కుతూ అసోయ్ దూల ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంకాలం పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. రాత్రి పీర్లను ఊరి చివరలో ఉన్న బావిలో నిమజ్జనం చేశారు. దీంతో వారం రోజుల కొనసాగిన పీర్ల పండుగ ఆదివారంతో ముగిసింది. పేర్లకు మొక్కలు తీసుకోవడానికి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు సొంత గ్రామాలకు చేరుకొని మొక్కలు చెల్లించుకున్నారు.



## శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త*

జన సంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయసాధనకు కృషి చేయాలని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. ఆదివారం బిజెపి పట్టణ పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి కోసం ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రదాని ఉండాలని కోరుకున్న గొప్ప జాతీయ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. నాడు భారతదేశంలో జమ్ము కాశ్మీర్‌కు కల్పించిన 370 అధికరణం రద్దు కోసం పోరాడి అమరుడైన ఆయన ఆశయ సాధన పిఎం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, గుండా గోపి, పత్తిపాటి విజయ్, హరీష్, పులి నర్సింహారావు, జగన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హిందు, ముస్లిం ఐక్యతకు నిదర్శనం మొహర్రం పండుగ



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో హిందు, ముస్లింల ఐక్యతకు నిదర్శనం మొహర్రం (పీర్ల పండుగ) పండుగ అని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం మొహర్రం ఉత్సవాల చివరిరోజైన పీర్ల ఊరేగింపు, అగ్ని గుండం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు, పూజలు చేసి కొబ్బరికుడకలు, బెల్లం సమర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన పీర్ల పండుగ ఉత్సవాలలోపాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, భగవంతుడు అందరినీ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా దీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, పీర్ల ముజావర్ సైదామేస్త్రి, నాగుల్, మోయిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, కోలపూడి యోహాన్, బచ్చు రామారావు, వల్లపుదాసు కృష్ణగౌడ్, కోడి ఉపేందర్‌యాదవ్, చప్పిడి సావిత్రి, పాశం కోటమ్మ, వెలిదండ వీరారెడ్డి, గంజి శివ, ముస్తఫా, చిన్నం శ్రీనివాసరావు, ఎడవెల్లి వీరబాబు, కాసాని ఎల్లమ్మ, లచ్చుమళ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

*, నేరేడుచర్ల జులై 6 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు భరోసా కల్పిస్తుందని నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ లు అన్నారు, ఆదివారం నేరడుచర్లకు చెందిన షేక్ గౌస్ కు 52500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆసుపత్రుల్లో వైద్యం కొరకు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అలాంటి నిరుపేదల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ ఊరట నిస్తుందన్నారు, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతోపట్టణంలోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ నేరేడుచర్ల చైర్మన్ పేరబోయిన వీరయ్య నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం రామిరెడ్డి బొల్లెద్దు నాగరాజు, ఇంజమూరి శ్రీకాంత్, మెండే జాను, వాసు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్యాం ప్రకాష్ ముఖర్జీ జయంతి

*నేరేడుచర్ల జూలై ప్రభాతవార్త*



జ న ~ స ~ ం ఫ ~ ం వ్యవస్థాపకులు, జాతీయ వాది. బీజేపీ సిద్ధాంత అద్యుడు శ్యాం ప్రకాష్ ముఖర్జీ 124 వ జయంతిని ఆదివారం నేరేడుచర్ల బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయనచిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతు శ్యాం ప్రకాష్ ముఖర్జి నెహ్రూ మంత్రి వర్గంలో పని చేసి నెహ్రూ జమ్మూ. కాశ్మీర్ కు 370 ఆర్టికల్ ద్వారా ప్రత్యేక హక్కులు ఇవ్వడం వలన ఒక దేశంలో రెండు చట్టాలు, రెండు జండాలు ఉండకూడదని నెహ్రూ నిర్ణయానికి వ్యతిరేకంగా మంత్రి పదవికి రాజీనామా చేసి జమ్మూ .కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడరని దానిలో భాగంగా జమ్మూలో వారిని అక్రమంగా అరెస్ట్ చేసి అప్పటి ప్రభుత్వం వారిని విషం ఇచ్చి చంపారని వారి ఆత్మ బలిదాం వృధా పోకుండా ప్రధాని మోదీ ఆర్టికల్ 370 ని రద్దు చేసి జమ్మూ. కాశ్మీర్ ని పూర్తిగా దేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం. నాగయ్య ఉపాధ్యక్షులు జూలూరిఅశోక్ గంధం శావయ్య ఎడ్ల నాగమణి అంబటినాగేశ్వరావు నాయకులు కృష్ణవేణి, మెట్టు మధుసూదన్ రెడ్డి, పూర్ణ చందర్ రావు, రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొనారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

*నేరేడుచర్ల జులై 6 ప్రభాతవార్త*



ఈనెల 9 వతేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, ఆయన ఆదివారం పార్టీ ప్రజాసంఘాల బాద్యులతో మాట్లాడుతూ. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణ వరకు చేస్తున్న పోరాటంలో ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు అశేష ప్రజలు పాల్గొనాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయ్నిచి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అమలు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పిఎఫ్, పిఎస్ఐ, గ్రాడ్యుటితో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్ధం చేయాలని, ఎన్పీఎస్. సిపిఎస్ పెన్షన్ విధానాలు రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ˇ డిమాండ్లతో ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారుఈ సమావేశంలో లక్షి ్మ, చిలకరాజు శ్రీను , పరికె భారత్ రాచూరి కరుణాకర్, భోగరాజుసురేష్, బిసోములు, సైదులులక్ష ్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## సమాజ హితమైన బోధనతోనే ఉత్తమ సమాజం

*నేరేడుచర్ల జూలై 6 ప్రభాతవార్త*

గురువు బోధించే సమాజ హితమైన బోధనతోనే ఉత్తమ సమాజం ఏర్పడుతుందని రాష్ట్రీయ స్వయంసేవక్ నల్లగొండ విభాగ్ శారీరక్ ప్రముఖ్ మన్నే గణేష్ అన్నారు, ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ మహోత్సవంలో మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వ్యాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు గురుపూజోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు, రామదాసు రామకృష్ణ పరమహంస చాణిక్యుడు లాంటి అనేకమంది దేశ హితం కోసం ఎంతోమంది వీరులను తయారు చేసి శత్రువుల నుండి దేశాన్ని కాపాడారని ఆ త్యాగానికి చిహ్నామైన కాషాయ ధ్వజాన్ని సంఘ గురువుగా స్వీకరించినట్లు పేర్కొన్నారు, ప్రతి గురువు ఆచరించి బోధన చేయాలన్నారు, స్వార్థం లేని సామ్రాజ్యం ఏర్పాటు కావాలని స్వామి వివేకానంద బోధించినట్లు గుర్తు చేశారు, ప్రముఖ రైతు దొంతి రెడ్డి పెదరామిరెడ్డి, గ్రామ వికాస భారతి జిల్లా సంయోజక్ మెట్టు వేణుగోపాల్ రెడ్డి. జిల్లా సంఘ కార్యవాహ సఫావత్ రాము. ఖండ వ్యవస్థ ప్రముఖ్ మాశెట్టి మోహన్. ఖండ సహావ్యవస్థ ప్రముఖ్ వీరవల్లి కోటేశ్వరరావు. నేరేడుచర్ల శాఖ కార్యవాహ గెల్లి శీను. కొణతం సత్యనారాయణరెడ్డి. తాటికొండ శ్రీనివాస్ రెడ్డి. వీరవల్లి వెంకటేశ్వర్లు. పైడిమర్రి వాసు. కందిబండ రవి. పోలిశెట్టి వెంకటేశ్వర్లు. నీల శ్రీనివాస్, గొల్ల శ్రీనివాస్. వెంపటి వెంకటేశ్వర్లు. గరిణె సతీష్. సుబ్రహ్మణ్యం. రాచకొండ శేఖర్. మెట్టు మధు. ఎంబీఏ సీతారాం రెడ్డి. తాళ్ల నరేందర్ రెడ్డి. కొణతం నాగిరెడ్డి. సంకలమద్ధి సత్యనారాయణ రెడ్డి. బాల వెంకటేశ్వర్లు. కొత్త లక్ష ్మణ్. భువనగిరి అంజయ్య. రాచకొండ నాగ మాధవరావు. నిమ్మగడ్డ సుబ్బారావు. మురారిశెట్టి రమేష్. ఉప్పల కృపాకర్. రవీందర్ రెడ్డి. శ్రీరామ్ మూర్తి. కొణతం కృష్ణారెడ్డి .తాటికొండ సత్యనారాయణ రెడ్డి. కొణతం సీతారాంరెడ్డి. మా శెట్టి సైదయ్య. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*మేళ్లచెరువు జూలై 6 ప్రభాతవార్త*

మేళ్లచెరువులో ఆదివారం సిపిఎం, సిఐటియు సారధ్యంలో జరిగిన అన్ని కార్మిక సంఘాల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి, సిఐటియు జిల్లా సభ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలపై ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త కార్మిక కర్షక సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల విధానాలు, కార్మిక లేబర్ కార్డుల వల్ల కార్మికుల స్థితిగతులు నానాటికి దిగజారుతున్నాయని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా పార్లమెంట్‌లో తమకున్న బలంతో చట్టాలను రద్దు చేశారని, ప్రతి ఏడాది ఎరువుల ధరలను పెంచడం వలన వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని, ధాన్యం ధరలను, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల పంటల ధరలను పెంచక పోవ డం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కుటుంబాలకు, రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త*



సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో షేక్ నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగి న భవన నిర్మాణ కార్మికసంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్, ఒడిషా, ఛత్తీస్‌గడ్, పశ్చిమబెంగాల్, జార్కండ్ తదితర రాష్ట్రాల నుంచి బతుకు దెరువు కోసం వలస వచ్చి 33 మందికిపైగా మృత్యువాత పడ్డారని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతోపాటు రూ.50 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక వ్యతిరేకంగా రూపొందించిన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమర రాజు, కోశాధికారి కంచుపాటి రాంబాబు, నందిపాటి సైదులు, కర్నె నాగయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్‌మీరా, కడియం మల్లేష్, కొండమీది నాగరాజు, గిరి పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త ఐక్య కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం అనుమాల లింగయ్యభవన్‌లో నిర్వహించిన జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాల తో ముందుకు వెళుతూ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కార్మిక సంఘాలు ఉద్యమిస్తాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌అధ్యక్షుడు మారుడి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎస్‌కె. హుస్సేన్, కోశాధికారి రాఘవరెడ్డి, జక్కుల శ్రీనివాస్, తమ్మిశెట్టి రవి, జక్కుల రమణ, తురక అంజయ్య పాల్గొన్నారు.

# బాటకు అడ్డుగా ఉన్న ఫెన్సింగ్ తొలగించాలని ఐలయ్య ఆదేశాలు



**ఆలేరు జూలై 6 ప్రభాతవా ర్త**

ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం నుంచి చినకందుకూరు గ్రామాన్ని కలిపే లింకు రోడ్డు, రెండు తరాలుగా రైతులకు వున్న బాట సమస్యలు లేకుండా ఆదివారం ఉదయం ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య నిర్ణయం తీసుకున్నారు. బర్మ మల్లయ్య బర్మ కిష్టయ్య కబ్జా చేసి ఎస్టీ ఎరుకల కుటుంబాలను, 200 మంది రైతులను ఇబ్బంధులకు గురి చేస్తున్న విషయమై గత కొంతకాలంగా ఫిర్యాదులు కొనసాగుతుండగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అట్టి సమస్యకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారం చేశారు. రైతులు బర్మ కిష్టయ్య, బర్మ మల్లయ్యలకు కబ్జా చేసిన బాటను పరిశీలించారు , సొంత డబ్బులతో నష్టపరిహారం అందజేస్తానని హామీ ఇచ్చి తనకున్న సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బాటకు అడ్డుగా ఉన్న బర్మ కిష్టయ్య ఐలయ్య వేసిన ఫెన్సింగ్ను వెంటనే తొలగించాలని సిఐ కొండలరావు కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రైతుల కుటుంబాలు హర్షం వ్యక్తం చెశారు. బహదూర్ పేట మన ఊరు వాట్సప్ గ్రూప్ ద్వారా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గత ప్రభుత్వంలో 71 సర్వే నెంబర్లు 64 మందికి అందజేసిన ప్లాట్లను యధావిధిగా లబ్ధిదారులకే చెందుతాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రెవిన్యూ అధికారులు త్వరలోనే సర్వే నెంబర్ బౌండరి లను ఏర్పాటుచేసి పాత లబ్ధిదారులకే అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి లక్ష్మణ్, రాములు, బీజాన భాస్కర్, జహంగీర్, అజయ్, వినయ్, రంజిత్, పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగర సంకీర్తన, ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**రాజాపేట, జూలై 6 ప్రభాతవార్త**

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం రాజపేట మండలంలోని రఘునాథపురం, కాల్వపల్లి, చల్లూరు, రాజాపేట గ్రామాలలో నగర సంకీర్తన భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏకరూప దుస్తులతో సాంప్రదాయంగా శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం నగర సంకీర్తన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామా ర్చనలు నిర్వహించారు. భావాన౦దాష్ట కాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీమన్నాం ాయణ భక్త బృందం రాపాక భాగ్యలక్ష్మి శ్రీ, బీర్రు భాగ్యలక్ష్మి శ్రీ, నాల్ల పద్మ, ఉప్పల స్వప్న, భోగ లత, చామకూర అరుణ, పెంట రజిత, పరమేశ్వరి, బీర్రు భావన, గాయత్రి, మిట్టపల్లి పుష్ప, బీర్రు శ్రీనివాసులు, నంగునూరు రాజు, ఎక్కలదేవి సోమరాజు, కూనూరు బిక్షపతి, ఆడెపు శేఖర్, గౌటే బాలరాజు, ఉప్పల రమేష్, తదితరులు ఉన్నారు.

మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ భజన మందిరంలో ఆదివారం ఉదయం 6 గంటలకు భజన మందిరం సభ్యులందరితో ధ్యాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి యొక్క విశిష్టత తెలుసుకున్నారు. శ్రీ శివ దుర్గా పిరమిడ్ ధ్యాన మందిరము లో ఉదయం అరగంట నుండి ఏడు గంటల వరకు సామూహిక ధ్యానం చేశారు. డాక్టర్ వెంకటేశం, గౌటె బాలరాజు బృందం ఈ కార్యక్రమం చేపట్టారు.

# యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సత్యనారాయణ



**యాదగిరిగుట్ట, జూలై 6 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మల్లాపురం గ్రామానికి చెందిన మంగ సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆదివారం మండలాధ్యక్షుడిగా సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆయా గ్రామశాఖ అధ్యక్షులు అభినందించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు కలసి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలోని పలువురు నాయకులు ప్రతినిధులు పార్టీ పెద్దలు సత్యనారాయణను అభినందించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి ల బాటలో నడుస్తానని మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ హామీ ఇస్తూ ఎంపికకు కృషి చేసిన వారికీ కృతజ్ఞతలు చెప్పారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



**యాదగిరిగుట్ట, జూలై 6 ప్రభాతవా ర్త**

యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయనున్న వేద పాఠశాల ప్రాకారాల నిర్మాణ పనులకు ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ నిర్వహించారు.. అనంతరం వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా టెంపుల్ సిటీ వేద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బీర్ల : ..డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్టలో విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధులు సామాజిక న్యాయసాధకుడు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త హరిత విప్లవంలోజు కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధించాలన్నారు.

# పురాతన భారతీయ వైద్య విధానంలో అన్ని అనారోగ్యాలకు పరిష్కారం

**యాదగిరిగుట్ట, జూలై 6 ప్రభాతవా ర్త**

పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడారు ! జాతీయ నిరంతర సాంప్రదాయ విజ్ఞాన సదస్సు యాదగిరిగుట్ట పట్టణంలోని పద్మశాలి సత్రం లో నిర్వహించారు. పురాతన భారతీయ వైద్య విధానాలు, మూలికలు, విత్తనాలు , మొక్కలను పరిశీలించారు. ఆధునిక జీవన శైలితో అనేక రోగలు వస్తున్నాయని, పురాతన పురాతన భారతీయ వైద్య విధానంలో అన్ని అనారోగ్యాలకు పరిష్కారం ఉందన్నారు. ప్రకృతిలో దొరికే మూలికలు మొక్కలు ఎన్నో రోగాలకు ఔషధాలుగా పనిచేస్తాయి అన్నారు. ఇంగ్లీషు మందుల కంటే ప్రకృతి వైద్యం బాగుంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు.




## కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు

**రాజపేట, జూలై 6 ప్రభాతవా ర్త**

రాజాపేట మండలం నమిల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కెసిఆర్ పేరున అర్చనలు, పూజలు ఆదివారం గ్రామ టి ఆర్ ఎస్ యువజన అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. త్వరగా కోలుకోవాలని కేసీఆర్ పేరున అర్చనలు, గోత్రనామాలు పూజలు చేసారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివ 2028లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఈ రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా కేసీఆర్ నాయకత్వంలో ముందుకు తీసుకపోవాలని మండల నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరారు.. కేసిఆర్ నూరేళ్లు ఆయురారోగ్యాలు తో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని కంటికి రెప్పలా కాపాడాలని నమిల గ్రామ టిఆర్ఎస్వి అధ్యక్షులు వరిమడ్ల బాలకృష్ణ మనస్ఫూర్తిగా వేడుకున్నారు.

## విగ్రహ పున: ప్రతిష్ట పూజ

**రాజాపేట, జూలై 6 ప్రభాతవార్త**



రాజపేట మండల కేంద్రంలోని అతి పురాతన, మహిమాన్విత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (మఠం) ప్రాంగణంలోని పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భూమి పూజ చేపట్టారు. పద్మ సుదర్శన్ ల కుమారుడు డాక్టర్ నితిన్ వైష్ణవ్ పూర్తి ఖర్చులతో ఈ ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట చేపడుతున్నారని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు మఠం ల సత్యనారాయణ దాస్ మహంత్, రామేశ్వర్ దాస్ మహంత్ లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ నితిన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

## శ్రీ స్వామి సేవలో తోగుట ఆశ్రమ పీఠాధిపతి

**యాదగిరిగుట్ట, జులై 6 ప్రభాతవార్త**



య్యాదగిరిగుట్ట లక్ష్మీ శ్రీ నరసింహ స్వామి వారి దర్శనార్థము ఆదివారం తొగుట ఆశ్రమ పీఠాధిపతి మహా దేవానంద సరస్వతి స్వామీజీ దర్శించుకుని ప్రతేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారము కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యములో పూర్ణకుంభం స్వాగతం పలికిన ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలు చేశారు. వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థం అందజేశారు. స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం ను కార్యనిర్వహణదికారి ఎస్. వెంకట్రావు అందజేశారు. శ్రీ స్వామి వారి ఆశీస్సులు భక్తులందరకు ఉండాలని మంగళశాసనములు చేసారు. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి కార్యక్రమములో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి....

**ఆలేరు జులై 6 ప్రభాతవార్త**

జులై 9 న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలో సిఐటియు కార్మిక సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం కు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మిక, ఉద్యోగ వర్గాన్ని యాజమాన్యాలు చట్టబద్ధంగానే దోపిడీ చేయడానికి, కార్మికులకు కార్మిక చట్టాలు, హక్కులు, కనీస స్వేచ్ఛ లేకుండా చేయడమే 4 లేబర్ కోడ్ ల ముఖ్య ఉద్దేశమని, కావున ఆ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోఎం ఏ ఎగ్బల్, కేమిడి ఉప్పలయ్య, మొరిగాడి రమేష్, జుకంటి పౌల్, దుప్పటి వెంకటేష్, సత్యారాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

*సూర్యాపేట టౌన్, జూలై 06, ప్రభాతవార్త:*

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ దురాజ్ పల్లి సమీపంలోని జియో బిపి పెట్రోల్ బంక్ లో ఆపరేటర్ ధరావత్ నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన జియో బిపి పెట్రోలియం 5వ వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు క్వాలిటీ, క్వాంటిటీతో కూడిన పెట్రోల్, డీజిల్ ను అందించాలన్నారు. అనంతరం ధరావత్ నిఖిల్ మాట్లాడుతూ జియో బిపి పెట్రోలియం కంపెనీ యాక్టివ్ టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల వాహనాల ఇంజన్ రక్షణతో పాటు మెరుగైన మైలేజ్ లభిస్తుందన్నారు. అంతకు ముందు సిబ్బందితో కలిసి బంక్ ఆవరణలో



మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కంపెనీ ఏరియా మేనేజర్ సాయి సుధీర్, ధరావత్ రమేష్, విజయ, నిత్య,కృప,అఖిల్, మంగ్తా నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంమత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై నెలరోజులుగా స్పెషల్ డ్రైవ్

*సూర్యాపేట జూలై 06 ప్రభాతవార్త*

:గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ జిల్లా కేంద్రం సహా అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ ద్వారా 1509 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగినది జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఇందులో 15 మందికి జైలు శిక్షల పడగా మొత్తం కేసుల్లో రూ.5 లక్షల 41 వేలు కోర్టుల నందు జరిమానా కట్టించడం జరిగినది. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారిపై సూర్యాపేట డివిజన్ పరిధిలో 957 కేసులు, కోదాడ డివిజన్ పరిధిలో 552 కేసులు నమోదు చేయబడ్డాయి. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం, నేరం అందుకు జైలు శిక్షలు, జరిమానాలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. వానదారులు మద్యం తాగి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగా కాని, పరోక్షంగా కాని



రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నరు, మద్యంతాగి వాహనం నడిపినవారు సైతం మృత్యువాత పడుతున్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. ఇది దృష్టిలో ఉంచి జిల్లా వ్యాప్తంగా మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పటిష్టంగా నిర్వహిస్తున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్షలు, జరిమానా విధించడం జరుగుతుందని. ఎస్పీ గారు సూచనలు చేస్తూ కుటుంబాలను దృష్టిలో వుంచుకొని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు, అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని, ఇక్కనైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనదారులు తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పి తెలిపినారు తెలిపారు.

## రామాలయంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



*తుంగతుర్తి. జులై 6. ప్రభాతవార్త*

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, తదితర పూజలు చేశారు. భక్తులు దేవాతామూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించకున్నారు. అనంతరం ఆలయంలో భజనలు కీర్తనలు పాడారు. ఈ ఏడాదిలో మొదటగా వచ్చే పండుగను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, భక్తులు పాలవరపు సంతోష్, తల్లాడ కేదారి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

*తుంగతుర్తి . జులై 6. ప్రభాతవార్త*

బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గొట్టిపర్తి గ్రామంలో ఉన్నటువంటి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల అంబేద్కర్ ,ఆటో యూనియన్ సభ్యులు కృష్ణ ,పాలడుగు వెంకన్న ,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం వాసుకి డాక్టరేట్

*తుంగతుర్తి. జూలై 6. ప్రభాతవార్త*



ప్రజాకవి వేమన. వేమన చెప్పిన మాటను నిజం చేస్తూ తెలంగాణ గిరిజన ఉద్యమాలు సాహిత్యం అనే అంశంపై పరిశోధన చేసి, బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు గూగులోతు పూల్‌సింగ్ .సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రామన్నగూడెం తండాలో గూగులోతు జెమ్లా, సత్తెమ్మల కుమారుడు. 1వ తరగతి 10వ తరగతి వరకు తుంగతుర్తిలో, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యను సూర్యాపేటలో పూర్తి చేసుకుని.. బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.కె. ప్రభాకర్ పర్యవేక్షణలో పిహెచ్.డి. పూర్తి చేశారు. వీరు చేసిన పరిశోధనకు గాను బెంగళూరు విశ్వవిద్యాలయంలో శనివారం బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు కె .ఆశాజ్యోతి ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డి కె ప్రభాకర్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

## డాక్టర్. బాబు జగ్జీవన్ రావ్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*తుంగతుర్తి. జులై 6. ప్రభాతవార్త:*

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం హెనలేని కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశ చరిత్రలో 30 సంవత్సరాలు వివిధ శాఖలలో కేంద్ర మంత్రి పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. నేటితరం యువత మహనీయుని ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్, గొప్పగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేష్,బొజ్జ సాయికిరణ్,తడకమళ్ళ మల్లికార్జున్, పోలేపాక రాజేష్, గోపగాని వెంకన్న, మల్లెపాక ప్రదీప్, కడియం గోపి, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## సీఎం బహిరంగ సభను అడ్డుకుంటాం

*నాగారం జూలై 6 ప్రభాత వార్త*



జూలై 14 న నియోజకవర్గం లోని తిరుమలగిరి లో జరిగే సి ఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ అడ్డుకుంటామని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు .ఆదివారము నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తాటి చెట్ల పైనుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన 5లక్షల ఎక్స్‌గ్రేషియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్ గౌడ కులస్తుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించకపోతే రేషన్ కార్డుల పంపిణీ సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ నాగారం మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతుల సత్తయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు పులుసు హుస్సేన్ గౌడ్, పులుసు శివగౌడ్, జలగం సాయి గౌడ్, అనంతుల సోమేష్ గౌడ్, జక్కి అనిల్ గౌడ్, లింగాల మహేష్ గౌడ్, నాతి లక్ష్మయ్యగౌడ్ మరియు మండల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా అలకుంట్ల బాలకృష్ణ

*నాగారం జూలై 6 ప్రభాత వార్త*

సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయం లో నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి కి మాజీ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రెడ్డి కి ఎమ్మెల్యే మందుల సామెల్ కి ఉత్తం పద్మావతి కి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ . డిసిసి చెవిటి వెంకన్న యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూఅనుబంధ ఉన్నటువంటి యూనియన్ల సంఘటిత అసంఘటిత కార్మికుల న్యాయమైన హక్కుల కొరకు ఐఎన్టీయూసీ ద్వారా పోరాటం చేస్తూ వారి డిమాండ్లను సాధించుకోవడానికి కృషి చేస్తానని అన్నారు.

## పెంపుడు జంతువులకు తప్పకుండా టీకాలు వేయించాలి

*తుంగతుర్తి. జూలై 6. ప్రభాత వార్త*

జంతువులైనటువంటి శునకాలకు తప్పనిసరిగా యాంటీ రాబీస్ టీకాలను వేయించాలని వెటర్నరీ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ .రవి ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా మండల కేంద్రంలో పెంపుడు జంతువులకు యాంటీ రాబిష్ టీకాలను వేసి మాట్లాడుతూ జంతువుల నుండి మనుషలకు భయంకరమైనటువంటి వ్యాధులు సంక్రమించకుండా ఉండాలంటే పెంపుడ ు జంతువులకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలని అన్నారు. ప్రపంచ జొనాసిస్ డే సందర్భంగా 26 పెంపుడు కుక్కలకు యాంటీ రైబిస్ టీకాలను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, గోపాలమిత్ర శ్రీనివాసరెడ్డి, విజయ్, బుచ్చిబాబు పెంపుడు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6

సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లవేళలా ముందుండి అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్న ఆర్య వైశ్యులు ఐక్యతతో రాజకీయాల్లో కూడా రాణించాలని ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు కాచం సత్యనారాయణ అన్నారు.ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఆర్యవైశ్య హక్కులకు నిరంతరం శ్రమిస్తూ నిర్విరామంగా పోరాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతే లక్ష్యంగా, రాజకీయాలలో ఆర్యవైశ్యుల పాత్ర ఘనంగా పెంచడమే తన ఎజెండాగా నిత్యం ఏదో కార్యక్రమం చేపడుతూ గతంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు వెరవక వైశ్య గర్జన నిర్వహించి. తమ సత్తా చాటుకుని మరలా అదే స్థాయిలో వైశ్య రాజకీయరణ బేరి నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఆర్యవైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు దేవరశెట్టి నారాయణ,బాశెట్టి శ్రీనివాస్, లక్షెట్టి



శ్రీనివాస్,వాసవి క్లబ్ అధ్యక్షుడు పల్లెర్ల ప్రవీణ్, చల్లా వాసుదేవ్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, బండారు శ్రీనివాసులు,సరాబు శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, పల్లెర్ల సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మండల యువజన అధ్యక్షుడు ఇడుకుళ్ళ సంపత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి సంపత్, పబ్బతి ప్రసాద్, బండారు రమేశ్, కర్నాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6

శ్రీమన్నారయణుడు యోగనిద్రలోకి వెళ్ళే శయన ఏకాదశినే తొలి ఏకాదశి పర్వదినంగా రెండు రాష్ట్రాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా తెలంగాణ శ్రీవైలంగా విరాజిల్లుతున్న నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తర్ధ ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.అనంతరం నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అంరి జీవితాలలో ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు



తెలిపారు.కార్యక్రమంలో నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డినార్కట్‌పల్లి, చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం సహ వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏబివిపి ఆధ్వర్యంలో సండే ఫర్ సొసైటీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో జులై 9 జాతీయ విద్యార్థి దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ఎఫ్‌డి ) ఆధ్వర్యంలో గోపాలాయిపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో సండే ఫర్ సొసైటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు హనుమాన్,మోహన్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ అంటే కేవలం ఆందోళనలు,ధర్నాలు,రాస్తారోకలు మాత్రమే కాకుండా సమాజంలో ఇలాంటి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు,యువతలో జాతీయ భావాన్ని పెంపొందిస్తు యువతలో స్ఫూర్తి నింపడంలో ఎబివిపి దిట్ట అని అన్నారు.గత 75 సంవత్సరాల నుండి విద్యారంగ సమస్యలపై,స్థానిక సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ దేశంలోనే




అతిపెద్ద విద్యార్థి సంఘం గా ఎబివిపి ఆవిర్భవించిందని అనారు.కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహన్,యూనివర్సిటీస్ కో కన్వీనర్ మోనేష్,ఎస్ఎఫ్‌డి విభాగ్ కన్వీనర్ శంకర్,విద్యార్థి నాయకులు సూర్య,ప్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు బానిసలై నేరాలకు పాల్పడుతున్న వైనం

### సోషల్ మీడియాలో రీల్స్ కి అలవాటు, గంజాయి సేవించడం,రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం ఇద్దరు మైనర్ బాలులు,ఒక నిందితుడు,సహకరిస్తున్న ఒక మహిళ అరెస్ట్ పరారీలో ఉన్న మరో ఇద్దరు దొంగలు ..

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6

సులభంగా డబ్బులు సంపాదించాలని, వాటితో వ్యసనాలను తీర్చుకోవాలని మత్తు పదార్థాలకు బానిసవడమే కాకుండా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడే ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు.ఆదివారం నార్కట్‌పల్లిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయడంతో పాటు,దొంగతనాలకు పాల్పడుతున్నవారిని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కాపు కాసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.నిందితుల నుండి 17 తులాల బంగారం, 79 తులాల వెండి, 50 వేల విలువ గల 02 కిలోల గంజాయి, పల్సర్ ఎన్ఎస్-200 బైక్ స్వాధీనం చేసుకున్నారు. ( మొత్తం విలువ 20,00,000/) .వీరిపై నార్కెట్ పల్లి పోలస్ స్టేషన్‌లో ఐదు కేసులు నమోదు, జవహర్ నగర్ పీఎస్ పరిధిలో ఒక హౌస్ బ్రేక్ కేసు ఉన్నట్లు తెలిపారు.ముఠాలో ఇద్దరు మైనర్ బాలలు,ఒక నిందితుడు, వారికి సహకరిస్తున్న మహిళను అరెస్టు చేశారు.మరో ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా ఉపేక్షించేది లేదు అని ఇది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మాదక ద్రవ్యాల నిర్మూలన కారర్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తీసుకుంటున్న చర్యలను తెలిపారు.డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛేదించిన నార్కెట్‌పల్లి సిఐ కె.నాగరాజు ఆద్వర్యంలో నార్కెట్ పల్లి ఎస్సై డి. క్రాంతి కుమార్, సిబ్బంది ని ఎస్పీ శరత్ చంద్ర పవార్అభినందించినట్లు ఆయన తెలిపారు.







## తెలంగాణ సాంస్కృతిక కమిటీ సలహాదారుడు దరువు అంజన్నకు ఘన సత్కారం

చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త



తెలంగాణ భాషా సాంస్కృతిక కమిటీ సలహాదారునిగా దరువు అంజన్న నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కళాకారునిగా విశేష కృషి చేసిన దరువు అంజన్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కమిటీ సలహాదారునిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని విపంచి ఫౌండేషన్ చైర్మనన అనుముల శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిష్య పరిశోధకులు కూరేళ్ల నర్సింహాచారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుడు నకిరేకంటి సతీష్, నాగభూషణం తదితరులున్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

మిర్యాలగూడ : జూలై 6 ప్రభాతవార్త

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్యచేసుకున్న ఘటన ఆదివారం మిర్యాలగూడ పట్టణం లోని సుందర్నగర్ లో వెలుగు చూసింది. వన్ టౌన్ ఎస్సై బిక్షమయ్య తెలిపిన వివరాల ప్రకారం... సుందర్ నగర్ కాలనీలో నివాసం ఉండే పల్లపు వెంకటేష్ (25) అనే వ్యక్తి పేపర్ ఏజెంట్ గా పనిచేస్తూ బుక్ స్టాల్ నిర్వహించే వాడు. అప్పులు కావడం తో శనివారం ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, ఆదివారం పోస్ట్ మార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6

నార్కెట్పల్లి పట్టణానికి చెందిన అలుగుబెల్లి నాగిరెడ్డి తండ్రి అలుగుబెల్లి పిచ్చి రెడ్డి అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో మేడబోయిన రాంబాబు ,ముక్కెర మహేష్,దూదిమెట్ల వెంకటేశ్వర్లు గుండ్రెడ్డి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## పిచ్చిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 6



నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన అలుగుబెల్లి నాగిరెడ్డి తండ్రి అలుగుబెల్లి పిచ్చి రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య .ఆదివారం వారి నివాసంలో పిచ్చిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాన ుభూతిని తెలిపి ఓదార్చారు.ఆయన వెంట యానాత అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్,మేకల రాజిరెడ్డి తదితర బి ఆర్ ఎ న్ నా య ు కు లు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొరకు కట్టుబడి పని చేస్తున్నదన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపన దిశగా కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత ్వం అన్ని వర్గాల కొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన బిఆర్ఎస్పార్టీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అర్థంలేని విమర్శలు చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలోని కేసముద్రం మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో రూ. 300ల కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఈనెల 8న రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ సందర్భంగా ఏర్పాటు



చేస్తున్న బహిరంగ సభకు గూడూరు మండలం నుండి కూడా పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్రెడ్డి, జిల్లా నాయకులు రమేష్చందర్రెడ్డి, ప్రదీప్రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, చంటి స్వామి, నరేష్రెడి ్డ తదితరులు పాల్గొన్నారు.

## తొలిఏకాదశి బోనాల సందడి

*గూడూరు, జూలై 7, ప్రభాతవార్త*

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బోనాల సందడి నెలకొంది. ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత వచ్చే తొలిఏకాదశి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతు కుటుంబాలు ఘనంగా జరుపుకోగా గాజులగట్టు, బొల్లెపెల్లి, పొనుగోడు, పట్టణ శివారులోని గొల్లగూడెం గ్రామాలలో యాదవ కుటుంబాలు నిర్వహించిన బోనాల వేడుకతో ఈ పండుగ మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి తొలిఏకాదశి నాడు కురుమ కుటుంబాల ఆధ్వర్యంలో వారి కుల దైవమైన బీరప్ప, కామరావతిదేవి, మహంకాళి దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగిస్తారు. ఈ క్రమంలో మండలంలో కురుమ కుటుంబాలు అధికంగా ఉన్న గాజులగట్టు, పొనుగోడు, బొల్లెపెల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఆదివారం తొలిఏకాదశి సందర్భంగా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇళ్లల్లో పవిత్రంగా తయారు చేసిన ప్రసాదాలతో



బోనమెత్తిన మహిళలు బీరన్న గుడికి వెళ్లి అక్కడ దేవతలకు నైవేద్యాలను సమర్పించారు. కురుమల ఆచారం ప్రకారం బండారి బొట్టు పెట్టుకొని దేవతలకు మొక్కుకున్నారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాలకు చెందిన కుల పెద్ద మనుషులు పాల్గొనగా గాజులగట్టు గ్రామంలో కురుమసంఘం జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ పాల్గొన్నారు.

## గూడూరులో ఎస్ఎంముఖర్జీ జయంతి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకను బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్నలతో పాటు పార్టీ నాయకులు రాంబాబు, మల్లయ్యగౌడ్, లక్ష్మణ్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహాసభకు తరలివెళ్లాలి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*

ఈనెల 8న కేసముద్రంలో జరగనున్న కాంగ్రెస్ మహాసభకు కాంగ్రెస్పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలివెళ్లాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి కోరారు. గూడూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సభ విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నాఉ. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్నాయక్, వైస్చైర్మన్ వేం శ్రీనివాస్రెడ్డి, నాయకులు ఎండి యాకుబ్పాషా, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, వెంకట్రెడ్డి, శివకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రంగు బార్ దగ్గర నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

*జూలై 6, ప్రభాతవార్త,*



హనుమకొండ టౌన్ :నయీమ్ నగర్ ఏరియాలోని రంగు బార్ దగ్గరలో గోడిశాల మహేందర్ అనే వ్యక్తి తన కిరాణా షాపులో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచి అమ్ముతుండగా హన్మకొండ పోలీసు వారు పట్టుకున్నారు, అతని వద్దనుండి సుమారు 4500 రూపాయల విలువగల నిషేధిత పొగ ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గొడిశాల మహేందర్ ను పట్టుకున్న ఎస్ఐ కిషోర్ ని సిఐ అభినందించారు. నిషేధిత వస్తువులు ఎవరు అమ్మ రాదని, ఒక వేళ ఎవ్వరైనా అమ్మిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ప్రభాతవార్త సుబేదారి:*

సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్స వానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## కుమ్మరి సంఘం అభివృద్ధే మా లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 6 ప్రభాతవార్త*

:కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృష చేస్తామని జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో ఆదివారం జిల్లా కుమ్మరి సంగం ఆధ్వర్యంలో కుమ్మరి సంగం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్లను ఎన్నుకున్నారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచలో ఆదివారం సంభవించిన అగ్నిప్రమాదంలో చేరాల సోమయ్యకు చెందిన పెంకుటిల్లు దగ్ధమైంది. విద్యుత్ షార్ ్టసర్క్యూట్ కారణంగా ఈ అగ్నిప్రమాదం సంభించినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. ఇంటిలో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు మంటలను ఆరే ్ప ప్రయత్నం చేసారు. మంటల్లో ఇల్లు పూర్తిగా కాలిపోగా ఇంట్లో ఉన్న ఫర్నిచర్, వస్తువులు, ఇతర సామాగ్రి కూడా కాలి బూడిదయ్యాయని, ఈ ప్రమాద సంఘటన వల్ల రూ.8 లక్షల మేర నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. భాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## డిఆర్సేల్స్డిపో సేల్స్మన్ మృతి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*



గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహిస్తున్న సేల్స్ డిపోలో సేల్స్ మన్గా విధులు నిర్వహిస్తున్న గూడూరుకు చెందిన రాయపురపు సారయ్య (45) ఆదివారం మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సారయ్య ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్న తర్వాత ఆదివారం మృతి చెందాడు. కాగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన స్థానిక నాయకులతో పాటు ఆయన బంధువులు, మిత్రులు సారయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలకు స్వస్తి పలకాలి

*గూడూరు, జూలై 6, ప్రభాతవార్త*





దేశంలోని మోడీ ప్రభుత్వం అమలు చేయ చూస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్స య్య అన్నారు. గూడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేయనున్న లేబర్ కోడ్లు యజమానులకు రక్షణగా, కార్మికులకు శిక్షలుగా ఉన్నాయని విమర్శించారు. పెట్టుబడిదారులు పేదల శ్రమ దోపిడి చేసే విధంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. తమ హక్కుల కొరకు పోరాటాలు చేసే రైతులు, విద్యార్థులు, కార్మికులపై కేసులు పెడుతూ జైళ్లకు పంపుతున్నారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను ఈ ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఎఐసిటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ ప్రియాంక, ఎం మొగిలితో పాటు బానోతు లాలు, అర్కాల స్వామి, జాటోతు మొగిలి పాల్గొన్నారు.

# నల్ల కార్మిక చట్టాల రద్దుకై ఐక్య ఉద్యమాలు చేద్దాం

మిర్యాలగూడ. జులై 6 ప్రభాతవార్త:



సంఘటిత, అ సంఘటిత కార్మికుల హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాల రద్దుకు ఐక్య ఉద్యమాలు చేప దదామని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ లు అన్నారు. ఈనెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ టి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై కార్మిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. కార్పొరేట్ బానిస విధానం అమలు చేయడానికి ప్రయత్నిస్తూ శ్రామిక వర్గాల జీవితాలు దుర్భరంగా మారడంతో పాటు పేదరికం, ఆకలి, పోషకాహార లోపం,నిరుద్యోగం, అధిక ధరలను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రాథమిక హక్కులను హరించే విధంగా, యూనియన్ సామూహి క బే రసారాలు ఆందోళన కల్పిస్తున్న య న్నారు. గత పదేళ్లుగా అమలులో ఉన్న కార్మిక కోడ్ ల ను రద్దుచేసి 44 కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా 27 సార్లు సార్వత్రిక సమ్మెలు చేపట్టినప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానంలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఈ కార్యక్రమంలో లైట్ మోటార్ వెహికల్స్ యూనియన్ కార్యదర్శి అస్గర్, శ్రీనివాసరాజు, వెంకన్న, శివ, చక్రి, రఫీ, గోపా తదితరులున్నారు.

## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త





చౌటుప్పల్ మండలం దండుల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాత జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఈ సందర్భంగా ఆశీర్వచనం అందించారు. అనంతరం మైసమ్మ ఆలయంలో ఈ నెల 12న నిర్వహించతలపెట్టిన 20వ బోనాల మహోత్సవ వేడుకల గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, వెల్గ సుజాత రాజశేఖర్‌రెడ్డి, గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, మునుకుంట్ల నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌రావు బత్తుల విప్లవ్‌కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్, సంగం యాదమ్మ, మల్లేశం, పకీరు గణేష్‌రెడ్డి, చేపూరి మహేష్, ఈదుదుదల లింగస్వామి, పబ్బు కిరణ్, ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సిబ్బంది సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలో ఆదివారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం, డి.నాగారంలోని ఆదిమహావిష్ణు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలను నిర్వహించారు. వేడుకల్లో ఆయా ఆలయాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ

బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త



:మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం అక్కన్న మాదన్న ఆలయాల్లో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 16న జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకల కరపత్రాలను ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, ధర్మకర్తలు నాయకులు కందాడి బాల్ రెడ్డి, టీజీ జస్వంత్ సింగ్, చెవుల పద్మా రెడ్డి, దండెం రవీందర్, మునిగళ్ళ కొండల్, శ్రీమన్నారాయణ, శ్రీరామ్, ఈవో రుద్ర వెంకటేష్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 06,ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ శాల్మలికంద ఆది వరాహ లక్ష్మీనృసింహ గోదా సమేత వేణుగోపాల స్వామివారి పురాతన దేవాలయంలో తొలిఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం వేకువ జామునుంచే ఆలయం లో భక్తులరద్దీ కొనసాగింది.భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.బూరుగడ్డ-మాచవరం,పోలేనుగూడెం భక్త బృందాలచే 24 గంటల ఏకనామ భజనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్,ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్‌కుమార్,గంధం అంజయ్య,కోల కృష్ణప్రసాద్,పెనుబెల్లి హనుమంతరావు,వేముల నరసింహారావు, మెరిగ కవిత,ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు,ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,శ్రీనివాసచార్యులు, పోలేనిగూడెం భజనమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పోలీసులంటే భయం ఉండాలి

## .గ్రామంలో బెల్టు షాపుల నిర్మూలన తక్షణ కర్తవ్యం నాంపల్లి సిఐ,మర్రిగూడ ఎస్ఐకి ఆదేశాలు

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఆదేశాలుఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ,6జూలై,ప్రభాతవార్త:

మునుగోడు నియోజకవర్గంలో ఎరుగండ్లపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గత నెల 27న మార్నింగ్ వాక్‌లో భాగంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు.హామీ మేరకు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ఆయా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి తనవద్దకు జవాబుదారిగా నిలవాలని ఆయన ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా గ్రామంలో బెల్టు షాపుల నిర్మూలన,అదేవిదంగా యువత హైస్కూల్లో సాయంత్రంవేళలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న విషయాలపై తన దృష్టి వచ్చిందని,తక్షణ చర్యలు చేపట్టేందుకు నాంపల్లి సిఐ,మర్రిగూడ ఎస్ఐకి ఆదేశాలు జారీ చేశారు.అదేవిదంగా గ్రామాల్లో ఉన్న గత కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వం కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 724,725లో ఉన్న ప్రభుత్వ ప్లాట్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టినవారిపై, ప్రభుత్వంనుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు ఫోన్‌ద్వారా ఆదేశాలను జారీ చేశారు.పోలీసులంటే భయముండాలని,గ్రామంలోగానీ,మండలంలోగానీ నియోజకవర్గంలోగానీ తన ఆదేశాల మేరకు బెల్టుషాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోలీసులను ఆదేశించారు.గ్రామంలో నెలకొన్న ఎలాంటి సమస్యలైనా విద్యుత్,తాగునీరు.రవాణావంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం చర్యలు చేపట్టేందుకు సమయపాలన పాటించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శికి కూడా ఆదేశాలు జారీ చేశారు.

అంతేకాకుండా డివైడర్లకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం,చెట్లు ఏర్పాటు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.యరుగండ్లపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై నియోజకవర్గంలోని గ్రామాన్ని ఎంచుకోవడంలో ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా ఎరగండ్లపల్లిని ఎంచుకోవడంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసులును ఈ గ్రామానికి వ్యక్తిగా ఎన్నుకోవడం మరోవిశేషమని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా ఎరగండ్లపల్లి గ్రామాభివృద్ధికోసం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అధికారులు ఏవిదంగా దోహదపడతారోనని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

